Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 313 పేజీలు 8 వెల : 5 మంగళవారం 15 ఏప్రిల్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



2వ

## గోసంరక్షణను పెద్ద బాధ్యతగా చేపట్టాం

గతంలో గోవులకు కనీసం పరిశుభ్ర దాణా ఇవ్వలేదు

పాడైన మందులను ఇచ్చి గోవుల ఆరోగ్యం దెబ్బతీసారు

భూమనకరుణాకర్ ఆరోపణల్లో వాస్తవం లేదు

టిడిడి ఇవో శ్యామలరావు వివరణ

# అమరావతికి ప్రతిష్టాత్మక వర్సిటీల రాక

అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

ఎస్సీల ఆదాయం పెంచేదిశగా ప్రత్యేక చర్యలు

దళితుడిని స్పీకర్ చేసిన ఘనత మాదే

రెసిడెన్షియల్ స్కూళ్లల్లో మెరుగైన భోజనం

పొన్నెకల్లులో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు

మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం.



గుంటూరు: అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం అని వివరించారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేడ్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేడ్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా అని గుర్తు చేశారు. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు. పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్ మిగతా 2లో

## బాణా సంచా పేలుడు మృతులకు పోస్ట్ మార్టమ్




2వ



## శ్రీవారిని దర్శించుకున్న పవన్ సతీమణి

### కుమారుడికి ప్రాణాపాయం తప్పడంతో మొక్కులు

తిరుమల: ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వేకువ జామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు ఆమెకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆ తర్వాత అన్నా లెజినోవా అఖిలాండం వద్దకు చేరుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద తితిదే అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. తమ కుమారుడు మార్క్ శంకర్ అగ్ని ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో బయటపడటంతో అన్నా లెజినోవా శ్రీవారి దర్శనానికి వచ్చారు. ఆదివారం సాయంత్రమే ఆమె తిరుమలకు చేరుకున్నారు. స్థానిక గాయత్రీ నిలయంలో ఆమె బస చేశారు. క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ.. తొలుత ఆమె శ్రీభూవరా హస్వామి ఆలయం వద్దకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీపద్మావతి విచారణ కేంద్రం వద్ద ఉన్న కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు.

# గోసంరక్షణను పెద్ద బాధ్యతగా చేపట్టాం

**తిరుపతి:** టిటిడి గోశాలలో గోవులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని టిటిడి ఈవో జె శ్యామల రావు తెలిపారు. గత పాలనలో జరిగిన అవకతవకలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిటిడిలో ఒక్కొక్కటి సరిదిద్దుకుంటూ వస్తున్నామని సోమవారం టిటిడి పరిపాలనా భవనంలో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. అప్పట్లో అధికారుల నిర్లక్ష్యం మూలంగా రెండు సార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయన్నారు. దాణా, మందుల సరఫరా కాంట్రాక్ట్ లోను భారీగా అక్రమాలు, అవకతవకలు చోటు- చేసుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇపుడు వీటిపై చర్యలు చేపట్టామన్నారు. గతంలో విజిలెన్స్ అధికారులను అనుమతించలేదని, ఇపుడు ఎవరైనా గోశాలకు వెళ్లి చూడవచ్చని, చాలా పారదర్శకంగా వ్యవహరిస్తున్నామన్నారు. టిటిడి గోశాలలో పాల ఉత్పత్తిలో గతం కంటే అదనంగా గోవులు పాలు ఇస్తున్నాయన్నారు. మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు టిటిడి గోశాలలో పలు అక్రమాలు, అవకతవకలు జరిగాయని అప్పటి విజిలెన్స్ నివేదికలలో తేటతెల్లమవుతోంద న్నారు. గోశాలలో గోవులకు కాలం చెల్లిన మందులు, ఎక్కడ తయారు చేశారో లేబుల్ లు కూడా లేని మందులు గోవులకు ఇచ్చినట్లు తెలిపారు. , పురుగులు పడ్డ దాణా, పాచిపట్టిన నీరు అందించారని, చనిపోయిన గోవుల వివరాలను నమోదు చేయలేదని టిటిడి విజిలెన్స్ నివేదికలలో నమోదైనా ఎలాంటి చర్యలు తీసుకోకుండా దాచిపెట్టారని మాట్లాడారు. తీవ్ర వ్యాధులతో ఉన్న గోవులను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశమైనా ఏమాత్రం శ్రద్ధ తీసుకోలేదన్నారు. టిటిడి గోశాలలో 100 ఆవులు అనుమానాస్పదంగా మరణించాయని, టిటిడి ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశ్యంతో మాజీ టిటిడి ట్రస్ట్ బోర్డు చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి చేసిన ఆరోపణలను నిరాధారమైనవని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశ్యంతో చేసిన ఆరోపణలను ఈఓ తోసిపుచ్చారు. మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు ఎస్వీ గోశాలలో చాలా అవినీతి కార్యకలాపాలు జరిగాయని, అప్పట్లో ఎస్వీ డెయిరీ ఫామ్‌లో టిటిడి విజిలెన్స్ నివేదిక సమర్పించిన వీడియో క్లిప్పింగ్‌లు మరియు గణాంక ఆధారాలను, టిటిడి గోశాలలో జరిగిన దుర్వినియోగాన్ని మీడియా ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గోవులు ప్రతి నెల సగటు-న 15 ఆవులు వయోభారం, వ్యాధులతో చనిపోతాయని చెప్పారు. 2024 ఏడాది నాటికి 179 గోవులు మరణించగా, 2025 ఏడాదిలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో 43 గోవులు మృతి చెందాయన్నారు. చనిపోయిన గోవులు వయోభారం, వ్యాధుల కారణంగా సహజ మరణాలేనన్నారు. ఇదిలా ఉండగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు 59 లేగ దూడలు జన్మించాయన్నారు. వాస్తవాలు ఇలా వుంటే టిటిడి బోర్డు మాజీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేశారని, గోవుల దాణాను విస్మరించినట్లు, సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే మృతి చెందినట్లు- నిరాధారమైన ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు. శ్రీ బి. కరుణాకర్ రెడ్డికి నిజంగా గోవుల మీద ఆందోళన వుంటే వారి పాలనలో జరిగిన అక్రమాలపై ఎందుకు దర్యాప్తు చేయలేదన్నారు. టిటిడి గోశాలకు కొత్తగా డైరెక్టర్ వచ్చాక ఈ అవకతవకలు, అక్రమాలు, నిర్లక్ష్యం తదితర అంశాలన్నీ వెలుగులోకి వస్తున్నాయన్నారు. గతంలో దళారులకు అడ్డాగా మారిన టిటిడిని , ఇపుడు దళారులపై పూర్తిగా కట్టడి చేసి చర్యలు చేపట్టామన్నారు.

గత జూన్ నుండి టిటిడిలో అన్నప్రసాదం మరియు శ్రీవారి ప్రసాదాల రుచిని పెంచడం, లడ్డూ నాణ్యత, సేవలలో పారదర్శకత, దర్శన టిక్కెట్లు, వసతి, దళారులను కట్టడిచేయడం, టిటిడి ఐటీ- విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. టిటిడి ఐటీ- విభాగంలో అనర్హుని ఐటీ- జీఎంగా చీఫ్ ఇంజనీర్ ర్యాంక్ హోదాలో నిబంధనలకు విరుద్ధంగా నియమించారని, అక్రమ నియామకంపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గత జూన్ నెలకు ముందు శ్రీవారి లడ్డు ప్రసాదాల తయారీకి కల్తీ నెయ్యి సరఫరాదారులపై చర్యలు చేపట్టి వారిని బ్లాక్ లిస్ట్ లో పెట్టామన్నారు. అదేవిధంగా శ్రీవారి అన్నప్రసాదాల తయారీకి సేంద్రీయ ఉత్పత్తులను విరాళంగా ఇచ్చే పేరుతో, దాతలు రూ.5 కోట్ల విలువైన కల్తీ సేంద్రీయ ఉత్పత్తులను సరఫరా చేసినందుకు, దాదాపు రూ.25 కోట్ల వరకు దాతలకు టిటిడిలో పలు ప్రివిలేజేస్ కల్పిస్తూ పాస్ పుస్తకాల ప్రయోజనాన్ని పొందేలా నిర్ణయాలు తీసుకున్నారని, నిబంధనల ప్రకారం ఇలాంటి విరాళాలకు ఎలాంటి ప్రత్యేక హక్కులు లేకున్నా ప్రివిలేజ్డ్ పాస్ పుస్తకాలు జారీ చేశారన్నారు. ఇలాంటి అక్రమాలను తాము రద్దు చేశామని ఈవో మీడియా ముందు చెప్పారు. ప్రస్తుతం భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాల రుచి, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా పంపిణీ చేస్తున్నామని, భక్తుల మనోభావాలు కాపాడటానికి కట్టు-బడి ఉన్నామని, ఎప్పటికప్పుడు భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామని, ప్రస్తుతం అందుతున్న సేవలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు.

ఈ సమావేశంలో టిటిడి జేఈఓ వీరబ్రహ్మం, డిప్యూటీ ఫారెస్ట్ ఆఫీసర్ మరియు ఇన్‌చార్జ్ డైరెక్టర్ ఎస్వీ గోశాల శ్రీనివాసులు, వీజీఓ విజిలెన్స్ రామ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు.

# పటిష్ఠ రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

హైదరాబాద్:కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీ-ఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చారన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు.



అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టు-గా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్యం÷-ర కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు- కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు.

అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, వారికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- ఆవశ్యకతను బోధిస్తూ, వివరిస్తూ, తెలంగాణకు అన్యాయం జరిగితే పోరాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యంగం ఆధారంగా రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. అలా సాధించుకున్న రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యక్రమాలు అమలుచేశారు. బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వంలో వేలాది మంది పిల్లలను అమెరికా పంపించాం, లక్షలాది పిల్లలను పటిష్టమైన పునాదివేశాం. 1022 పాఠశాలలు పెట్టి, ఒక్కో విద్యార్థిపై నెలకు రూ.10 వేలు, సంవత్సరానికి లక్షా 25 వేలు ఖర్చుపెట్టి ప్రపంచంతో పోటీ-పడేలా తయారుచేసి అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్. గురుకులాలు మాత్రమే కాదు, పదేండ్ల కాలంలో 7 వేల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ఇచ్చి విదేశి విద్య అభ్యసించడానికి తెలంగాణ నుంచి పంపించాం. రాజకీయాల్లో అప్పుడుఅప్పుడు ఓడుతాం.. గెలుస్తాం. అవన్నీ ఒక విషయం కాదు. కానీ కేసీఆర్ లాంటి సాహసి, స్వాప్నికుడు, దమ్మున్న నాయుడు మాత్రమే దళితబంధులాంటి కార్యక్రమాన్ని ఆలోచన చేయగలుగుతాడు. రాజకీయాలు ఆలోచించి లాభనష్టాలు బేరీజు వేసుకుని ఇస్తే సీట్లు- వస్తయా, ఇయ్యకపోతే సీట్లు- వస్తయా అని ఆలోచించేటోనికి అర్థంకూడా కాదు. ఎందుకంటే ఒక రైతుబంధు పెట్టాలన్నా ఖలేజా ఉండాలి. దళితబందు పెట్టాలన్నా, పేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పాలన్నా దమ్ముండాలి. ఆ దమ్మున్న నాయకుడే కేసీఆరే. వెయ్యి మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే మొదలైతది. ఆ వెయ్యి మైళ్ల ప్రయాణానికి భారతదేశ స్వాతంత్యానంతరం మొదటిసారి ఒక స్వాప్నికుడిలా ఆలోచించి దళితులు ధనికులు ఎందుకు కావొద్దని ఆలోచించిన నాయకుడు కేసీఆర్. దళితబంధు పథకంతో లక్షలాది మంది జీవితాలను మార్చలేకపోవచ్చు. కేసీఆర్ లాంటి నాయకుడి చేతిలో అపరిమితమైన వనరులు ఉంటే చాలా చేస్తుండే. కానీ పరిమితమైన వనరులతో ఉన్నంతలో ఏడాదికి ఇన్ని వేలమందికి అని దళితబంధు పథకం తెచ్చినం. దానికి విపరీత అర్థాలు తీసి కొందరు చిల్లరగాళ్లు రాజకీయ లబ్ధి పొందొచ్చు. కానీ దళితబంధులాంటి పథకం ప్రవేశపెట్టినందుకు కేసీఆర్ సైనికుడిగా గర్వపడుతున్నా. వారికి సెల్యూట్ చేస్తున్నా. అంబేద్కర్ పేరువాడుకుని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని అడగాలి. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పేరుతో దళితులకు రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో చెప్పించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డిని అడుగుతున్నా రెండు బడ్జెట్లు- పెట్టినవ్. ఇంకెప్పుడిస్తవ్ అంబేద్కర్ అభయ హస్తం. రూ.12 లక్షలు కాదుకదా రూ.12 కూడా ఇవ్వడని అందరికీ అర్థమైపోయింది. డబుల్ బెడ్‌రూమ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రూ.6 లక్ష ఇస్తానని చెప్పిండు. బాబాసాహెబ్ జయంతి సందర్భంగా నీ రూ.6 లక్షల మాట ఏమైందని అడుగుతున్నా. ఖర్గే ఎక్కడున్నడు, రాహుల్ గాంధీ ఎక్కడున్నడు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మీరు చెప్పిన కథలన్నీ ఏమైనయ్. ఎస్సీ, ఎస్టీలకు 28 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వాటా కలిపిస్తామని చెప్పారు..

ఇకెందుకు చేయలేదు రేవంత్ రెడ్డి?. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైంది?. ఎస్సీ, ఎస్టీలకు విద్యాజ్యోతిల పథకం కింద 10వ తరగతి పాస్ అయితే రూ.10 వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15 వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ.25 వేలు, పీజీ చేస్తే లక్ష, పీహెచ్డీలు చేస్తే రూ.5 లక్షలు ఇస్తామన్నారు.. ఏమైందని నేడు అడుగుతున్నా. రేవంత్ రెడ్డి దళిత సమాజానికి, ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మోదీ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వం. పేదలకు రూ.2000 పెన్షన్ ఇస్తే, రుణమాఫీ చేస్తే, ఉచిత కరెంట్ ఇస్తే మోడీకి నచ్చదు కానీ రూ.16.50 లక్షల కోట్లు- పెద్ద పెద్ద కార్పొరేట్లకు మాఫీ చేస్తే మోదీకి నచ్చుతుంది. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తుఫాన్ వేగంతో అధికారంలోకి వస్తుందని కేటీఆర్ అన్నారు.

# బాణా సంచా పేలుడు మృతులకు పోస్ట్ మార్టమ్

అనకాపల్లి: అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కై-లాసపట్నంలో బాణసంచా పేలుడు ఘటనలో మృతదేహాలను బంధువులకు అందచేశారు. అంతకు ముందు వాటికి పోస్టుమార్టం పూర్తయ్యింది. నర్సీపట్నం ప్రభుత్వాసుపత్రిలో ఆరు, అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో రెండు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించారు. ఇక, ఈ ప్రమాదంలో క్షతగాత్రులకు విశాఖ కేజీహెచ్‌లో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనలో గాయపడిన 8 మందిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రుల్లో ఇద్దరికి నర్సీపట్నం ఆసుపత్రిలో, నలుగురికి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స అందిస్తున్నారు. ఇద్దరి పరిస్థితి విషమించడంతో సూపర్ స్పెషాలిటీ- ఆసుపత్రికి తరలించారు. కైలాసపట్నం బాణసంచా పరిశ్రమ వద్ద అగ్నిమాపక సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ఇంకా ఏమైనా బాణసంచా సామగ్రి మిగిలిపోయిందేమోనని పరిశీలించారు. అక్కడక్కడ చిన్నగా వస్తున్న పొగలను సిబ్బంది ఆర్పారు. మిగిలిపోయిన బాణసంచాను భూమిలో పాతిపెట్టేందుకు ఏర్పాట్లు- చేశారు.



# కృష్ణానది లంకభూముల్లో స్పోర్ట్స్ సిటీ

**విజయవాడ:** కృష్ణా నదీ తీరాన స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు దిశగా ఆలోచన చేస్తోంది. ఇబ్రహీంపట్నంను ఆనుకుని ఉన్న కృష్ణా లంక భూములను మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమా, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, ఇతర అధికారులు పరిశీలించారు. కృష్ణా నదిలో ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల పరిధిలోనీ పెదలంక, చిన లంకలో ఉన్న లంకభూములు పరిశీలించారు. మూడు కిలోమీటర్లు లంక భూముల్లో కాలినడకన తిరిగారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు ఊపందుకుంటున్నాయని.. ఇప్పటికే 3 వేల మంది కార్మికులు,500 మెషీన్లు పనులు చేస్తున్నాయన్నారు. ఈ నెలాఖరుకు సుమారు 15 వేల మంది కార్మికులు
రోజువారీ పనుల్లో పాల్గొంటారని మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ- ఉండాలని సీఎం చంద్రబాబు చెప్పినట్లు వెల్లడించారు. దీని కోసం 2 వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందని.. కృష్ణా లంక భూముల్లో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు- స్పష్టం చేశారు. జలవనరుల శాఖ అధికారులు, కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి కమిటీ ఏర్పాటు చేశామన్నారు. నెలరోజుల్లోగా కమిటీ నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని.. కమిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలతోపాటు స్థానిక నేతలు కోరుతున్నారని అన్నారు. అంతర్జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ ఉండాలని సీఎం చంద్రబాబు సైతం చెప్పారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అందుకోసం 2 వేల ఎకరాల భూమి అవసరమవుతోందని పేర్కొన్నారు. కృష్ణా లంక భూముల్లో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలపై కమిటీ- ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందుకోసం.. జల వనరుల శాఖ అధికారులు, కలెక్టర్‌తోపాటు- ఇతర ఉన్నతాధికారులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. ఈ కమిటీ- నెలరోజుల్లోగా నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆ కమిటీ- ఇచ్చే నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. అయితే ఎన్టీఆర్ జిల్లాలోని కృష్ణా నదీ తీరాన స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు- చేయాలనీ ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమా ప్రభుత్వాన్ని కోరుతున్నారన్నారు. ఆ క్రమంలో ఇబ్రహీంపటణాన్ని ఆనుకుని ఉన్న కృష్ణా లంక భూములను పరిశీలించాలని మంత్రి నారాయణను ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమా కోరారు. ఈ నేపథ్యంలో వారి కోరిక మేరకు కృష్ణా నదిలో ఎన్టీఆర్,గుంటూరు జిల్లాల పరిధిలోనీ పెద లంక, చిన లంకలో ఉన్న లంక భూములను జిల్లా కలెక్టర్ లక్ష్మిషా, ఇతర అధికారులతో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. అయితే మూడు కిలోమీటర్లు లంక భూముల్లో కాలి నడకన మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు వసంత కృష్ణప్రసాద్, బోండా ఉమాతోపాటు ఉన్నతాధికారులు ఆ ప్రాంతంలో పర్యటించారు. అనంతరం మంత్రి నారాయణ విలేకర్లతో మాట్లాడారు. ఇకపోతే రాజధాని అమరావతి నిర్మాణపు పనులు ఊపందు కొంటున్నాయని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. అందుకోసం ఇప్పటికే 3 వేల మంది కార్మికులు, 500 మెషీన్లు పనులు చేస్తున్నాయని ఆయన వివరించారు. ఏప్రిల్ మాసాంతం నుంచి సుమార 15 వేల మంది రోజు వారీ పనుల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి నారాయణ ప్రకటించారు.



# పర్యావరణ విధ్వంలో కాంగ్రెస్ బిజీ



రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు- వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నా యన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన
సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# అమరావతికి ప్రతిష్టాత్మక వర్సిటీల రాక



స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు.

అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన
వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచంలో చాలా మంది తెలుగువారు ఉన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మార్గదర్శి, బంగారు కుటు-ంబంలో అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చాం. ప్రైవేటు- భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నాం. పొన్నెకల్లులో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవు, 6 నెలల్లో నిర్మిస్తాం. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. ఎప్పుడూ చూడని భయంకర రాజకీయాన్ని 2019-24 మధ్య చూశానని సీఎం చంద్రబాబు అన్నారు. చివరకు తాను కూడా బయటకు రాలేని పరిస్థితి కల్పించారని ధ్వజమెత్తారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కిందనున్న చెట్లను నరికివేశారని గుర్తు చేశారు. ప్రజల అభిమానంతో తెదేపా తరఫున 94శాతం అభ్యర్థులు గెలిచారని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం తమదని చంద్రబాబు తెలిపారు. మీలో రాజధాని ఉత్సాహం కనిపిస్తుంది.. భవిష్యత్తులో మేము ఎక్కడికీ వెళ్లాల్సిన పని లేదన్న సంతోషం మీలో కనిపిస్తుంది అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది.. మనం ఇలా సంతోషంగా ఉన్నామంటే అంబేద్కర్ రాజ్యాంగమే కారణం.. నేను మీకు ఆయుధాలు ఇవ్వలేదు... ఓటు హక్కు ఇచ్చాను అని అంబేద్కర్ అన్నారు.. గత ఐదేళ్లలో ఆనందంగా ఉన్నారా అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. ఇక, రాజధానిని స్మశానం అన్నారు.. ఈ రోజు స్వేచ్ఛా వాతావరణంలో మాట్లాడుకుంటున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2019 నుంచి 2024 వరకూ భయంకరమైన వాతావరణం ఉంది.. నా జీవితంలో అలాంటిది ఎప్పుడూ చూడలేదు.. నేనుకూడా బయటకు రాలేని పరిస్థితి ఉండేదన్నారు.. హెలికాప్టర్ లో వస్తే కింద ఉన్న చెట్లను నరికేశారు.. ఎన్నికలలో నిలబెట్టిన వారిలో 94 శాతం మంది గెలిపించారు.. పేదలకు అండగా ఉంటాను, సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పాను.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నాం.. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటు-ందన్నారు. అలాగే, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది.. ఎన్టీఆర్ కు అంబేద్కర్ అంటే అమితమైన గౌరవం ఉండేదని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చారు అని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నేను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఒక కుటుంబాన్ని కలిశాను.. చిన్న రేకుల ఇంట్లో ఉంటు-న్నారు.. ఒకతను కార్పెంటర్, మరొకరు మెకానిక్ గా పని చేస్తున్నారు.. ఆ ఇంట్లో 10 మంది ఉన్నారు.. క్షేత్రస్థాయిలో చూస్తేనే వాస్తవ పరిస్థితి అర్థమవుతుంది.. అందులో నుంచి పుట్టిన ఆలోచనే పీ-4 కార్యక్రమం అన్నారు.

# టిటిడి గోశాలలో గోవులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 14.**

టిటిడి గోశాలలో గోవులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని టిటిడి ఈవో శ్రీ జె శ్యామల రావు తెలిపారు. గత పాలనలో జరిగిన అవకతవకలను గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిటిడిలో ఒక్కొక్కటి సరిదిద్దుకుంటూ వస్తున్నామని సోమవారం టిటిడి పరిపాలనా భవనంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు టిటిడి గోశాలలో పలు అక్రమాలు, అవకతవకలు జరిగాయని అప్పటి విజిలెన్స్ నివేదికలలో తేటతెల్లమవుతోందన్నారు. గోశాలలో గోవులకు కాలం చెల్లిన మందులు, మందులు ఎక్కడ తయారు చేశారో లేబుల్ లు కూడా లేని మందులు గోవులకు ఇచ్చినట్లు, పురుగులు పడ్డ దాణా, పాచిపట్టిన నీరు అందించారని, చనిపోయిన గోవుల వివరాలను నమోదు చేయలేదని టిటిడి విజిలెన్స్ నివేదికలలో నమోదైనా ఎలాంటి చర్యలు తీసుకోకుండా దాచిపెట్టారని మాట్లాడారు. తీవ్ర వ్యాధులతో ఉన్న గోవులను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశమైనా ఏమాత్రం శ్రద్ధ తీసుకోలేదన్నారు. అప్పట్లో అధికారుల నిర్లక్ష్యం మూలంగా రెండు సార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయన్నారు. దాణా, మందుల సరఫరా కాంట్రాక్ట్ లోను భారీగా అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇపుడు వీటిపై చర్యలు చేపట్టామన్నారు. గతంలో విజిలెన్స్ అధికారులను అనుమతించలేదని, ఇపుడు ఎవరైనా గోశాలకు వెళ్లి చూడవచ్చుని, చాలా పారదర్శకంగా వ్యవహరిస్తున్నామన్నారు. టిటిడి గోశాలలో పాల ఉత్పత్తిలో గతం కంటే అదనంగా గోవులు పాలు ఇస్తున్నాయన్నారు. టిటిడి గోశాలలో 100 ఆవులు అనుమానాస్పదంగా మరణించాయని, టిటిడి ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశ్యంతో మాజీ టిటిడి ట్రస్ట్ బోర్డు



చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి చేసిన ఆరోపణలను నిరాధారమైనవని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశ్యంతో చేసిన ఆరోపణలను ఈఓ తోసిపుచ్చారు. మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు ఎస్వీ గోశాలలో చాలా అవినీతి కార్యకలాపాలు జరిగాయని, అప్పట్లో (మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు తిరుపతిలోని ఎస్వీ డెయిరీ ఫామ్‌లో) టిటిడి విజిలెన్స్ నివేదిక సమర్పించిన వీడియో క్లిప్పింగ్‌లు మరియు గణాంక ఆధారాలను, టిటిడి గోశాలలో జరిగిన దుర్వినియోగాన్ని మీడియా ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గోవులు ప్రతి నెల సగటున 15 ఆవులు వయోభారం, వ్యాధులతో చనిపోతాయని చెప్పారు. 2024 ఏడాది నాటికి 179 గోవులు మరణించగా, 2025 ఏడాదిలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో 43 గోవులు మృతి చెందాయన్నారు. చనిపోయిన గోవులు వయోభారం, వ్యాధుల కారణంగా సహజ మరణాలేనన్నారు. ఇదిలా ఉండగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు 59 లేగ దూడలు జన్మించాయన్నారు. వాస్తవాలు ఇలా వుంటే టిటిడి బోర్డు మాజీ అధ్యక్షులు శ్రీ బి. కరుణాకర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేశారని, గోవుల దాణాను విస్మరించినట్లు, సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే మృతి చెందినట్లు నిరాధారమైన ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు. శ్రీ బి. కరుణాకర్ రెడ్డికి నిజంగా గోవుల మీద ఆందోళన వుంటే వారి పాలనలో జరిగిన అక్రమాలపై ఎందుకు దర్యాప్తు చేయలేదన్నారు. టిటిడి గోశాలకు కొత్తగా డైరెక్టర్ వచ్చాక ఈ అవకతవకలు, అక్రమాలు, నిర్లక్ష్యం తదితర అంశాలన్నీ వెలుగులోకి వస్తున్నాయన్నారు. గతంలో దళారులకు అడ్డాగా మారిన టిటిడిని , ఇపుడు దళారులపై పూర్తిగా కట్టడి చేసి చర్యలు చేపట్టామన్నారు. గత జూన్ నుండి టిటిడిలో అన్నప్రసాదం మరియు శ్రీవారి ప్రసాదాల రుచిని పెంచడం, లడ్డూ నాణ్యత, సేవలలో పారదర్శకత, దర్శన టిక్కెట్లు మరియు వసతి, దళారులను కట్టడిచేయడం, టిటిడి ఐటీ విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. టిటిడి ఐటీ విభాగంలో అనర్హుని ఐటీ జీఎంగా చీఫ్ ఇంజనీర్ ర్యాంక్ హోదాలో నిబంధనలకు విరుద్ధంగా నియమించారని, అక్రమ నియామకంపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గత జూన్ నెలకు ముందు శ్రీవారి లడ్డు ప్రసాదాల తయారీకి కల్తీ నెయ్యి సరఫరాదారులపై చర్యలు చేపట్టి వారిని బ్లాక్ లిస్ట్ లో పెట్టామన్నారు. అదేవిధంగా శ్రీవారి అన్నప్రసాదాల తయారీకి సేంద్రీయ ఉత్పత్తులను విరాళంగా ఇచ్చే పేరుతో, దాతలు రూ.5 కోట్ల విలువైన కల్తీ సేంద్రీయ ఉత్పత్తులను సరఫరా చేసినందుకు, దాదాపు రూ.25 కోట్ల వరకు

దాతలకు టిటిడిలో పలు ప్రివిలేజేస్ కల్పిస్తూ పాస్ పుస్తకాల ప్రయోజనాన్ని పొందేలా నిర్ణయాలు తీసుకున్నారని, నిబంధనల ప్రకారం ఇలాంటి విరాళాలకు ఎలాంటి ప్రత్యేక హక్కులు లేకున్నా ప్రివిలేజ్ పాస్ పుస్తకాలు జారీ చేశారన్నారు. ఇలాంటి అక్రమాలను తాము రద్దు చేశామని ఈవో మీడియా ముందు చెప్పారు. ప్రస్తుతం భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాల రుచి, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా పంపిణీ చేస్తున్నామని, భక్తుల మనోభావాలు కాపాడటానికి కట్టుబడి ఉన్నామని, ఎప్పటికప్పుడు భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామని, ప్రస్తుతం అందుతున్న సేవలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో టిటిడి జేఈఓ శ్రీ వీరబ్రహ్మం, టీటీడీ డిప్యూటీ ఫారెస్ట్ ఆఫీసర్ మరియు ఇన్-చార్జ్ డైరెక్టర్ ఎస్వీ గోశాల శ్రీ శ్రీనివాసులు, వీజీఓ విజిలెన్స్ శ్రీ రామ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా నందికొట్కూరు పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**నందికొట్కూరు ఏప్రిల్ 14 ఉతేజిత ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నామని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. గత ఐదేళ్లు, వైసీపీ ప్రభుత్వంలో భయానక పరిస్థితుల వల్ల నందికొట్కూరు ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారని, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు సోమవారం నందికొట్కూరు పట్టణంలో పారడైజ్ ఫంక్షనల్ ఘనంగా నిర్వహించారు అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉన్నతమైన చదువు చదివి ఎంతో గొప్ప వ్యక్తి అయ్యారని అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారంగా అన్ని వర్గాల వారికి ఫలాలు అందించాలని లక్ష్యంతో పని చేశారని అన్నారు. ఆయన కలలుగన్న రాజ్యంలో మనమందరం ఉన్నామని అని తెలిపారు ఆయన రాసిన రాజ్యాంగం ద్వారా నేను ఈరోజు ఎమ్మెల్యే హోదాలో ఉన్నానని అని కొనియాడారు .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను నేడు సమాజంలో ఉన్న యువత ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాల దాటిన వారికి ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ కి దక్కిందన్నారు. దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆయన రాసిన రాజ్యాంగం ద్వారా ఎంతోమంది ప్రజా ప్రతినిధులుగా

వివిధ ప్రభుత్వ శాఖల అధికారులుగా కొనసాగుతున్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రాజ్యాంగంలో అంబేద్కర్ హక్కులను పొందుపరిచారని, ప్రజలందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే దానికి రాజ్యాంగమే కారణమని అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ జీవితాంతం పోరాటాలు సాగించారని అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో అందరూ నడవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో దళితులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కష్టపడి బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. బాగా చదువుకున్నప్పుడే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు చేరుకోగలరని అన్నారు. మళ్లీ అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకాన్ని ప్రారంభిస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు మరియు నాయకులు కార్యకర్తలు దళిత ముద్దుబిడ్డలు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థుల వసతి గృహాలు ఆకస్మిక తనిఖీ



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్‌ఏప్రిల్ 14**

సి.బెళగల్ మండలంలోని స్థానిక బి.ఆర్ అంబేద్కర్ గురుకుల వసతి గృహాన్ని మరియు ఎస్సీ, బిసి వసతి గృహాలను ఎంపీడీఓ రాణెమ్మ తో కలిసి మండల ప్రత్యేక అధికారి రంగనాథ రావు సోమవారం తనిఖీ చేశారు. విద్యార్థుల వసతి గృహాలలో సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. గురుకుల వసతిగృహంలో త్రాగడానికి నీళ్లు లేవని విద్యార్థులు మండల ప్రత్యేక అధికారికి తెలిపారు. అనంతరం బీసీ వసతి గృహంలో విద్యార్థులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. సమాజంలో పేదరికాన్ని నిర్మూలించే ఏకైక సాధనం విద్య మాత్రమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా వసతి గృహాలలో హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు:**
సి.బెళగల్ మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ రాణెమ్మ ఆధ్వర్యంలో, తహసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తహసిల్దార్ పురుషోత్తముడు ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్: తహసిల్దార్ పురుషోత్తముడు



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్‌ఏప్రిల్ 14**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని సి.బెళగల్ తహసిల్దార్ పురుషోత్తముడు అన్నారు. సోమవారం సి.బెళగల్ మండలంలోని పలుకు దొడ్డి (చెరువు పల్లె) గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎస్సై తిమ్మారెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పురుషోత్తంలో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఈయన 1891 ఏప్రిల్ 14న జన్మించారని తెలిపారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం తోనే అందరికీ సమన్యాయం పొందుతున్నామని ఆయన తెలిపారు. అనంతరం ఎస్సై తిమ్మారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వాతంత్రం అనంతరం ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసే భారతదేశాన్ని ఒక గణతంత్ర దేశంగా రూపొందించాలని భారత రాజ్యాంగాన్ని తయారు చేశారని, సామాజిక న్యాయం, సమానత్వం మరియు దళితుల హక్కుల కోసం పోరాటాలు చేశారని, అంటరానితనాన్ని, కుల వివక్షతను రూపుమాపరాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నాగరాజు, విగ్రహ దాత మహేష్ గౌడ్, గ్రామ నాయకులు వెంకటేశ్, తిమ్మప్ప, భీమన్న, దేవదానం, మిద్దె దేవదానం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యావంతులై ఆత్మగౌరవంతో ముందుకెళితేనే సమాజం ముందుకు పోతుంది.

## మాజీ ఎమ్మెల్యే ఐజయ్య
## మాల మహానాడు గౌరవాధ్యక్షులు చెరుకు అశోక్ రత్నం

**నందికొట్కూరు ఏప్రిల్ ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 14.**

కులం పునాదుల మీద దేశాన్ని నిర్మించలేం. జ్ఞానాన్ని, నైతికతను ప్రాతిపదికగా పెట్టుకోవాలి అని.విద్యావంతులై ఆత్మగౌరవంతో ముందుకెళితేనే సమాజం ముందుకు పోతుంది. అని ఎమ్మెల్యే ఐజయ్య మాల మహానాడు గౌరవాధ్యక్షులు చెరుకు అశోక్ రత్నం అన్నారు సోమవారం నందికొట్కూరు పట్టణంలోని అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు అనంతరం మాల మహానాడు ఆధ్వర్యంలో భారీగా ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ పుట్టినరోజు. ఇది కేవలం ఓ నాయకుడి జయంతి కాదు. సమానత్వానికి ఒక కొత్త ఆరంభం అని అన్నారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనకు నేర్పినది ఒక్కటే "మీ హక్కులు మీరే సాధించుకోండి అని తెలిపారు అంటరానితనం సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అని వారు కొనియాడారు.దేశానికి వారందించిన కృషిని స్మరించుకున్నారు.భారత దేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారని పేర్కొన్నారు.జాతి గర్వించదగ్గ మహనీయుడు



డా.బాబా సాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. ప్రభుత్వాలు అందిసున్న పాలన, పేదలకు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన విలువలు, సూత్రాలు ముఖ్య కారణమయ్యాయన్నారు. సామాజిక పరిస్థితులను బేరీజు వేసుకొని అంబేద్కర్ రాజ్యాంగ రచన చేయడం జరిగిందన్నారు. ఇతర దేశాలతో పోల్చుకుంటే మనది భిన్నమైన రాజ్యాంగమన్నారు. బడుగు, బలహీన, పేద, నిరుపేద వర్గాల ఉన్నతికి వీలు కలిగేలాగా ఎంతో విపులంగా రాజ్యాంగాన్నిరచించారన్నారు. భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గొప్ప సామాజికవేత్తే కాకుండా ఆర్థికవేత్తగా, న్యాయనిపుణుడిగా దేశానికి విశిష్ట సేవలందించారన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు తాలూకా అద్యక్షులు పబ్బతి శివప్రసాద్ ఉపాధ్యక్షులు పుల్లన్న ,మధు , బండారు శ్రీను ,మునిస్వామి, ప్రెసిడెంట్ నాగన్న, అయ్యన్న, నాయకులు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ రాజు తమ్మడపల్లె ఏసేపు, ,పాలమర్రినాగరాజు, పాత్రికేయులు,: గుంపుల వెంకటేశ్వర్లు,జంబలయ్య, పరమేష్, ఉషనాలం, రామతుల్లా, శాతనకోట రాజు, సునీలు,రవి, గాబ్రియేలు,,విల్సన్, ఫ్రాన్సిస్,శీలం శేషు ఉపసర్పంచ్ కేడెం యేసురత్నం, శతనకోట మధు ,గోపాల్, ప్రవీణ్, ప్రజా సంఘాల నాయకులు. లాజరేసు, నాయకులు ఖలీల్,హరిప్,ఆవుల సవ్య, తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థలో భారతరత్న డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి ఘన నివాళి.



**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 14.**

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి చిత్ర పటానికి మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య లు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, మానవ హక్కులు, విద్యా స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన కృషి అపూర్వమైనవి అన్నారు. ప్రతిభ ఉంటే అందరిలో ప్రత్యేక గుర్తింపు సాధించవచ్చు అనేందుకు అంబేడ్కర్ నిదర్శనమని అన్నారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంలోని సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. మన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన చిరస్మరణీయుల బాటలో నేటి తరం నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, డిసిపి మహా పాత్ర, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# అంబేడ్కర్ ఆశయాలరకు తూట్లు !

అంబేడ్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేడ్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేడ్కర్ పేరును వాడుకుంటున్నారు. నిజంగానే మనం అంబేడ్కర్ మహానుభావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్ధరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేడ్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టుదలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమనాతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కులవ్యవస్థ మరింత బలంగా వేళ్లూనుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేడ్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. ప్రతి ఎన్నికల్లో అది బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేడ్కర్ పేరు ఉచ్చరించ కుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే. వారు ఏనాడు దళితులను ఉన్నతికి తీసకుని వచ్చేందుకు ప్రయత్నించడం లేదు. రాష్ట్రపతిని చేయడం దళిత ఉద్దరణ అనుకుంటారు. పాలనా పగ్గాలు వారి చేతుల్లో లేకుండా ఉత్సవ విగ్రహాలుగానే వారిని చూస్తున్నారు. దేశంలో పరిస్థితులు చూస్తుంటే అంబేడ్కర్, పూలేలు ఎదుర్కొన్న వర్ణవివక్ష, కులవివక్ష జాడ్యాలు ఇంకా సమిసి పోయాయని చెప్పగలమా ? అంటే చెప్పలేం. ఇంతగా విద్య అందుబాటులోకి వచ్చినా ఇంకా వారు అణగారిన వర్గాలు గానే మిగిలిపోతున్నారు. ఒకటి రెండు పదవులు వారి మొహాన పడేసి దళితజన ఉద్దరణ జరిగిందన్న ప్రచారం చేసుకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుంది. దళితబందు, పెన్షన్లు వంటివి ఇచ్చి ఆహా.. ఓహో అంటూ కాలం గడుపు తున్నారు. దళిత ఉద్దరణ గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చినా అడ్డుకున్న చరిత్రను మరచిపోలేం.. అందుకే దళితనేతను పాలనకు దగ్గరగా చేసిన చరిత్రను చూడడం లేదు. దళితులను సిఎం చేస్తానన్న కెసిఆర్ సైతం వారిని ఓటుబ్యాంక్ కోసం మభ్యపెట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ ఊదరగొట్టి తెలంగాణ సమాజాన్ని మోసం చేసి, పదేళ్ల పాటు ఆయనే సిఎంగా కొనసాగారు. దళితబంధు పేరుతో అక్రమాలకు తెరతీసారు. రాజకీయ నాయకులు ఎలాగూ మంచి చేయరు. కనీసం ప్రజలుగా మనమంతా ఆ మహనీయుడికి నివాళి అర్పించేందుకు ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలి.అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేడ్కర్ ఆనాడే ప్రకటించారు. వారికి రాజ్యాధికారం వస్తే తప్ప ఈ అంటరానితనం, చిన్నచూపు చూడడం వేరుగా చూడడం వంటి సమస్యలు సమిసిపోతాయని భావించాడు. భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యమంలో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తిస్థాయిలో మద్దతు లభించనేలేదు. గాంధీజి వర్ణ వ్యవస్థను భారత సమాజం ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని సమర్థించాడు. ఆనాడే అంబేడ్కర్‌ను ప్రధాని చేయాలన్న ఆలోచనకూడా గాంధీజీకి రాలేదు. ఇప్పటికైనా దళితులు ఐక్యత ప్రదర్శించాలి. అంబేడ్కర్ పేరుతో చేసే రాజకీయాలను దునుమాడాలి.

ఉత్తేజిత దినపత్రిక

# దళిత బహుజనుల ఆశాజ్యోతి, భారతరత్న, భారత రాజ్యాంగం నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఏప్రిల్ 14 సోమవారం అసెంబ్లీ కో కన్వీనర్ తొగట నరసింహులు గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తొగట నరసింహులు మాట్లాడుతూ...డా. బాబాసాహెబ్ అంబేద్కర్భీంరావ్ రాంజీ అంబేద్కర్ (డా. బాబాసాహెబ్ అంబేద్కర్)గారు 1891 ఏప్రిల్ 14న నిరుపేద కుటుంబంలో జన్మించారు. చిన్నతంలోనే అంటరానితనాన్ని ఎదుర్కొన్న అంబేద్కర్ ఎన్నో కష్టాల కోర్చి విదేశాలలో అత్యున్నత విద్యను గడించారు. డాక్టర్ అంబేద్కర్ అంటరానితనాన్ని తొలగించడం కోసం విశేష కృషి చేశారు. నిమ్న జాతుల ఆర్థికాభివృద్ధికి మరియు రాజకీయ పురోగతికి నిరంతరం తపించారు. వారు అనేక గ్రంథాలను రచించారు. వారు దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. మతం పేరుతో దేశాన్ని విభజించడం భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు వస్తాయని హెచ్చరించారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా, రాజ్యాంగ రచనా సంఘం అధ్యక్షులుగా వారు రాజ్యాంగ రచనా భారమంతా మోశారు. ప్రధాని నెహ్రూ విధానాలు నచ్చక 1951 అక్టోబరులో కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశారు. 1952లో వారు రాజ్యసభకు భారతీయ జనసంఘ్ మద్దతుతో ఎన్నికయ్యారు. మతం మారదలచుకున్నప్పుడు మాత్రం దేశానికి చాలా తక్కువ ప్రమాదకరం అయిన దానినే ఎన్నుకుంటానని, బౌద్ధం భారతీయ సంస్కృతిలో భాగమని, ఈ దేశ చరిత్ర సంస్కృతులు, తన మార్పిడివల్ల దెబ్బతినకుండా చూసానన్నారు. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా కీర్తిగాంచిన డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ 1956 డిసెంబరు 6న మహాపరి నిర్వాణం చెందారు. "భారతరత్న" అవార్డును అందుకున్న ప్రఖర జాతీయ నేతకు వారి జయంతి సందర్భంగా వినమ్ర వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా బీజేపీ అసెంబ్లీ కార్యాలయం లో నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లోపట్టణ అధ్యక్షులు జట్టెప్ప, రాజశేఖర్ స్వామి,ప్రధాన కార్యదర్శి శివ,ఈరన్న గౌడ్,బడేసాబ్ ,మల్లికార్జున ఆచారి,వెంకట రమణ,మౌనేష్,బోయ కాశీమ్, కార్యకర్తలు పాల్గొన్నారు




# డా. బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం, వారి జీవితం ఆదర్శనీయం, బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, భావితరాల దిక్సూచి, భారత రాజ్యాంగ నిర్మాత

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి ,ఏప్రిల్14:**

డా. బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం, వారి జీవితం ఆదర్శనీయం, బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, భావితరాల దిక్సూచి, భారత రాజ్యాంగ నిర్మాత అని, మన రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ గారి స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధికి కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎంఎల్ఏ ఆరని శ్రీనివాసులు పలువురు వక్తలు పేర్కొన్నారు.సోమవారం ఉదయం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆర్టీసీ బస్ స్టాండ్ సర్కిల్ వద్ద వారి విగ్రహానికి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు, తిరుపతి మునిసిపల్ కమిషనర్ శ్రీమతి నారపు రెడ్డి మౌర్య, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, డివిఎంసి సభ్యులు, పలు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొని పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నేడు డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించు కుంటున్నామని, శుభాకాంక్షలు తెలిపారు. డా. బి ఆర్ అంబేద్కర్ గారి స్ఫూర్తితో తాను కూడా ఇన్స్పైర్ అయ్యానని అన్నారు. అంబేద్కర్ గారు విద్యతోనే మంచి మార్పు సాకారం చేయొచ్చు అని నమ్మిన గొప్ప వ్యక్తి అని, నిరుపేద కుటుంబం నుంచి వచ్చినా, అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నా కూడా తాను చదువుకున్న విద్యతో ఎంతో ఉన్నతమైన రాజ్యాంగాన్ని రచించారని, ఆయన స్ఫూర్తితో విద్యార్థినీ విద్యార్థులు విద్యపై దృష్టి పెట్టాలని అన్నారు. విద్యకు ప్రత్యామ్నాయం లేదు అని అన్నారు. మన దేశంలో విభిన్న సంస్కృతులు, భాషలు మతాలు ఉన్నాయని, గొప్ప రాజ్యాంగాన్ని రచించడం అనేది, సమాజానికి మార్గదర్శనంగా రచించడం అనేది ఆయన పలు గ్రంథాలు, పుస్తకాలు చదివి ఎంతో జ్ఞానాన్ని సముపార్జించి ఒక అద్భుతమైన అత్యున్నత రాజ్యాంగాన్ని మన దేశానికి అందించారని, దిక్సూచిగా చిరకాలం రాజ్యాంగం నేటికీ ఎంతగానో మార్గదర్శకంగా ఉందని, అంబేద్కర్ ఒక కులానికి, ఒక మతానికి చెందిన వారు కారని అందరికీ చెందిన వారని తెలిపారు. మన ప్రభుత్వం గడచిన పది నెలల్లో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో సుమారు 160 పైన ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలకు చెందిన సుమారు 25 వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు వసతి గృహాల్లో ఇబ్బందులు ఉన్నాయని గుర్తించి సిఎస్ఆర్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ నిధులు 25 కోట్లు రూపాయలు సమీకరించి మంజూరు చేసి అత్యవసర మరమ్మత్తులు, త్రాగు నీరు కిచెన్ షెడ్స్, మరుగుదొడ్లు, ఎలక్ట్రిసిటీ, ఫర్నిచర్ వాటిని రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపునిచ్చిన అద్భుత %గా%4 కార్యక్రమం ద్వారా టాప్ లో ఉన్న 10 శాతం మంది అట్టడుగున పేదరికంలో ఉన్న 20 శాతం మందికి చేయూతనిచ్చి వారి జీవన ప్రమాణాలు మెరుగుదలకు సహకారం అందించడం గొప్ప కార్యక్రమం అని, మన జిల్లాలో %గా%4 కాన్సెప్ట్ కింద వీరిని గుర్తించడం జరిగిందనీ, అందరితో చర్చించి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ నిధులు పక్క దారి పట్టకుండా చర్యలు చేపడుతున్నామని, భారత ప్రభుత్వ ఆదర్శ గ్రామ కార్యక్రమంలో రాష్ట్రంలోనే అధికంగా మన జిల్లాలో 175 గ్రామాలను రానున్న ఒక సంవత్సరాలలోపు ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. ఇందులో కూడా ప్రతి ఒక్కరి సూచనలు సలహాలు, సహాయం చాల అవసరం అని అన్నారు. నరేగ కింద అన్ని గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ హ్యాబిటేషన్ లలో స్మశాన వాటికలకు స్థలాలు గుర్తించి ఏర్పాటు, అలాగే వాటికి దారి ఏర్పాటు 100 శాతం శ్యాచురేషన్ మోడ్ లో చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశానుసారం చేపడుతున్నామని అన్నారు. డీఎస్సీ కోచింగ్ ఎస్సీ ఎస్టీ విద్యార్థినీ విద్యార్థులకు అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా ఇవ్వడానికి కూడా త్వరలో చేపట్టనున్నామని అన్నారు.1267 యూనిట్లు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లోన్, సబ్సిడీ ద్వారా స్వయం ఉపాధికి లబ్ధిదారులకు పంపిణీకి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పలువురు సూచించిన విధంగా సివిల్ రైట్స్ డే నిర్వహణ మరింత మెరుగ్గా నిర్వహణకు చర్యలు చేపడతామని అన్నారు.

# ఎమ్మిగనూరులో డా. బీఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహణ
## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భవ్య బైక్ ర్యాలీ, ప్రజల భాగస్వామ్యంలో ఘన నివాళులర్పణ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు, 14 ఏప్రిల్ సోమవారం: దేశంలోని శ్రేష్ఠమైన రాజనీతికుడిగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా పేరొందిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతిని పురస్కరించుకుని, వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి మార్గదర్శకత్వంలో, సీనియర్ నాయకుడు శ్రీ బుట్టా శివ నీలకంఠ,రాష్ట్ర వీరశైవ లింగాయత్ విభాగం అధ్యక్షులు శ్రీ వై రుద్రగౌడ్ గార్ల నాయకత్వంలో ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి బైక్ ర్యాలీ అంబేద్కర్ సర్కిల్ వరకు సాగింది. అంబేద్కర్ సర్కిల్ వద్దకు చేరుకున్న తరువాత, డాక్టర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పుష్పాంజలులు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. డా. బీఆర్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగ నిర్మాతగా, సమానత్వానికి మార్గదర్శిగా, బహుళసామాజిక వ్యవస్థలో బలహీన వర్గాలకు ఆశాకిరణంగా నిలిచిన మహోన్నత నాయకుడని శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు పేర్కొన్నారు. "అంబేద్కర్ గారు కేవలం రాజ్యాంగం రచించిన మేధావి మాత్రమే కాదు %-% బహుళ వర్గాల సమగ్ర అభివృద్ధికి శిల్పిగా చరిత్రలో నిలిచిపోయారు" అని అన్నారు. 1891లో మహారాష్ట్రలో జన్మించిన అంబేద్కర్ గారు, చిన్ననాటి నుంచే కుల వ్యవస్థ తీవ్రతను ఎదుర్కొన్నారు. కానీ నిరుత్సాహపడకుండా విద్యను ఆయుధంగా మార్చుకొని, కోలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లాంటి ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో చదివి భారతదేశంలోనే అత్యంత విద్యావంతులలో ఒకరిగా నిలిచారు.ఆయన దళితుల కోసం విద్య, రిజర్వేషన్లు, సామాజిక హక్కులు సాధించేందుకు నిత్యం పోరాడారు. కేవలం ఉద్యమాల ద్వారానే కాదు %-% చట్టం ద్వారా, శాసనసభల ద్వారా మార్పు తీసుకురావాలనే విశ్వాసంతో రాజ్యాంగాన్ని రూపుదిద్దారు. ఆయన సిద్ధాంతాలు %-% "ఎడ్యుకేట్, అగిటేట్, ఆర్గనైజ్" నేటికీ యువతకు మార్గదర్శిగా నిలుస్తున్నాయి. "డా. అంబేద్కర్ గారి ఆశయాలను నిజం చేయడమే వైఎస్ జగన్ గారి పరిపాలనా ధ్యేయం. విద్యలో అమ్మఒడి, విద్యాదీవెన, ఆర్థిక న్యాయంలో నవరత్నాల పథకాలు, బలహీన వర్గాల సాధికారతకు కార్పొరేషన్లు %-% ఇవన్నీ అంబేద్కర్ కలల సమాజానికి నిర్మాణ దారులుగా నిలిచాయి" అని శివ నీలకంఠ గారు పేర్కొన్నారు. అయితే ఈ ఆశయాలను ప్రస్తుత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం క్షీణతకు గురిచేస్తోంది అని ఆవేదన వ్యక్తం చేశారు. "విజయవాడలో వైఎస్సార్సీపీ హయాంలో నిర్మించిన అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పాన్ని పీపీపీ విధానంలో ప్రైవేటుకు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతుండటం దురదృష్టకరం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విగ్రహానికి విద్యుత్ లైట్లు లేకుండా చేయడం, పారిశుధ్యాన్ని గాలికొదిలేయడం, ప్రాంగణాన్ని డ్వాక్రా స్టాల్స్ కోసం వాడే ప్రయత్నం, చిల్డ్రన్ ప్లే ఏరియా, రెస్టారెంట్, కన్వెన్షన్ హాల్ నిర్మాణాలను నిలిపివేత %-% ఇవన్నీ అంబేద్కర్ భావజాలానికి తూట్లు పొడిచే కుట్రలని మండిపడ్డారు. అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని రచించడం ద్వారా ప్రతి ఒక్క భారత పౌరుడికి సమాన హక్కులు కల్పించే మార్గాన్ని నిర్మించారు. ఆయన ఆలోచనలు కేవలం కుల నిర్మూలనకే కాకుండా, విద్యా సమానత్వం, మహిళా సాధికారత, కార్మిక హక్కులు, సామాజిక ప్రగతికి పునాది వేశారు. నేటికీ ఆయన రచనలు, ప్రసంగాలు యువతను, ఉద్యమాలను ప్రభావితం చేస్తున్నాయి. "నేటి యువత అంబేద్కర్ జీవితాన్ని అధ్యయనం చేయాలి. కేవలం జయంతి రోజుల్లో కాక, ప్రతిరోజూ ఆయన చూపిన విలువలను అనుసరించాలి. మన జీవితాల్లోనూ సామాజిక బాధ్యతలు, మానవతా విలువలు చొప్పించాలి. వైసీపీ నాయకత్వం ఎప్పుడూ అంబేద్కర్ గారి ఆశయాలే తన ధ్యేయంగా ఉంచుకుంటుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, నియోజక వర్గ,మండల,పట్టణ,గ్రామ,వార్డు కమిటీల సభ్యులు,అనుబంధ విభాగాల నాయకులు,మండల ఎంపీపీలు,జడ్పీటీసీలు,మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు,ఎంపీటీసీలు,సర్పంచులు,ఆయా గ్రామాల నాయకులు డాక్టర్ రఘు,నజీర్ అహ్మద్, కె.ఆర్.లక్ష్మీకాంతరెడ్డి,కె. గడ్డం నారాయణరెడ్డి, ముగతి విరుపాక్షి రెడ్డి,మాచాని వెంకటేష్,గోనెగండ్ల నాగేష్ నాయుడు,గోనెగండ్ల బందే నవాజ్,కే.సునీల్ కుమార్,ఎంకే శివప్రసాద్,సోమలగూడూర్ వెంకటేశ్వర్ రెడ్డి,కామర్తి నాగేశప్ప, యూకే రాజశేఖర్, పాల శ్రీనివాస్ రెడ్డి,డిష్ కేశవరెడ్డి, నీలకంఠ, రాజారత్నం, సుధాకర్,కోటకొండ నరసింహులు ,సోమేశ్, చంద్రమోహన్, వడ్డే వీరేష్,సతీష్ రుద్రాక్షల బజారి, అగ్రహారం బజారి, కందనాతి బొడ్డన్న,తిమ్మాపురం బజారి,మాచుమాన్ దొడ్డి రాము, హాలహర్వి శాంతి రాజు, బజారి,మారెప్ప,ఎగ్రియా, నది కైరవాడి చాంద బాషా,కృష్ణ మూర్తి,అగ్రహారం రంగా రెడ్డి, ఇబ్రహీంపురం ప్రకాష్ రెడ్డి, మాచాపురం కోటేశ్వరరావు,పోనకలదిన్నె నాగరాజు,జెరుబండ రఘువీర, బలరాం,బాబులాల్,మహబూబ్ బేగ్,అల్తాఫ్, అంజి,గొరవ మహబూబ్ బాషా, దేవరాజు, ఆర్.యస్ బాషా,యూసుఫ్,ఫకృద్ధిన్,గౌస్, లతా రెడ్డి,యు.యు నాగేష్, నాగేంద్ర, ప్రభాకర్, షేక్ చాంద,పామయ్య,నరసింహులు, నాగార్జున రెడ్డి,బుట్టా ఈరన్న,కదిరికోట రాజకుమార్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం,
శిల్పా ఎస్టేట్,ఎమ్మిగనూరు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భవ్య బైక్ ర్యాలీ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు, ఏప్రిల్ 14 సోమవారం 14 ఏప్రిల్ 2025: దేశంలోని శ్రేష్ఠమైన రాజనీతికుడిగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా పేరొందిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతిని పురస్కరించుకుని, వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి మార్గదర్శకత్వంలో, సీనియర్ నాయకుడు శ్రీ బుట్టా శివ నీలకంఠ,రాష్ట్ర వీరశైవ లింగాయత్ విభాగం అధ్యక్షులు శ్రీ వై రుద్రగౌడ్ గార్ల నాయకత్వంలో ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి బైక్ ర్యాలీ అంబేద్కర్ సర్కిల్ వరకు సాగింది. అంబేద్కర్ సర్కిల్ వద్దకు చేరుకున్న తరువాత, డాక్టర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పుష్పాంజలులు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.డా. బీఆర్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగ నిర్మాతగా, సమానత్వానికి మార్గదర్శిగా, బహుళసామాజిక వ్యవస్థలో బలహీన వర్గాలకు ఆశాకిరణంగా నిలిచిన మహోన్నత నాయకుడని శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు పేర్కొన్నారు. "అంబేద్కర్ గారు కేవలం రాజ్యాంగ.

# ప్రపంచ మేధావి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్

**నందికొట్కూరుఉత్తేజిత ప్రతినిధి**



ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దళిత జాతి ముద్దుబిడ్డ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని నవనంది పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సగనేల సుబ్బన్న, ఐదవ వార్డ్ మెంబర్ సగినేల దాసు లు కొనియాడారు. సోమవారం మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత బహుజనల కోసం నూతన పేజీని సృష్టించిన గొప్ప మహనీయుడు అన్నారు.సమానత్వ విలువల కోసం పోరాడిన వ్యక్తి బాబాసాహెబ్ అని తెలిపారు .సమానత్వం, స్వేచ్ఛ, జ్ఞానం, విలువల కోసం తన జీవితాంతం పోరాడిన వ్యక్తి అని ,డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి, అసాధారణంగా జీవించి, అసమాన్యంగా భారతదేశ చరిత్రను మలిచిన నేత అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సగినేల తిరుపాల్, సౌందర్యరాజు ,సతీష్ ,అనిల్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో ఎమ్మిగననూర్ నారాయణ విద్యార్థుల ప్రభంజనం

విద్యార్థులను అభినందించిన డిజీఎం...

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు ఏప్రిల్ 14 సోమవారం**

పట్టణంలో, ఏప్రిల్ 12 ఏపీ లో 2024-2025 విద్య సంత్సరం లో ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకెండ్ ఇయర్ ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం శనివారము విడుదల చేసింది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని నారాయణ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ఫస్ట్, సెకెండ్ ఇయర్ ఫలితాలలో నారాయణ కాలేజీ విద్యార్థులు టౌన్ టాపర్స్ గా నిలిచారు. మొదటి సంత్సరం ఎంపీసీ లో సౌమ్య 465/470, రాజ్యలక్ష్మి 462/470,రంజిత్ రెడ్డి 462/470 మార్కులు సాధించి టౌన్ టాపర్లు గా నిలిచారు. మొదటి సంత్సరం బైపీసీ గ్రూప్ లో కే అభినయ 435/440, సఫియా మాహిన్ 429/440 మార్కులు సాధించి,ద్వితీయ సంత్సరం ఎంపీసీ గ్రూప్ లో గిరివర్ధన్ సాయి 984/1000, జీ గాయత్రి 983/1000, ఎన్ శివాని 983/1000 మార్కులు సాధించి టౌన్ టాపర్లు గా నిలిచారు. ద్వితీయ సంత్సరం బైపీసీ గ్రూప్ లో పి నికిత శ్రీ 985/1000,గౌసియా అంజుమ్ 960/1000 మార్కులు సాధించి టౌన్ టాపర్లు గా నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపక బృందానికి నారాయణ కళాశాల డిజీఎం గోవర్దన్ రెడ్డి, డీన్ ఆంజనేయ

# బీసీ సంక్షేమ హాస్టల్ భోజన మెనూ పాటించాలి: ఏఐఎస్ఎఫ్



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఏప్రిల్ 14 సోమవారం పట్టణంలో ఉన్న బీసీ సంక్షేమ హాస్టల్ లో విద్యార్థుల వట్టించే భోజనం మేనూ పాటించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హాస్టల్ నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని హాస్టల్ ను దర్శించడం జరిగిందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) పట్టణ అధ్యక్ష కార్యదర్శులు విష్ణు,ఖాదర్ తెలిపారు.
అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ పిల్లలకు పౌష్టికాహారం అందించాలంటే పెరిగిన ధరలు అనుగుణంగా విద్యార్థుల మిస్ చార్జీలు పెంచాలని వారు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన రమేష్ నాయుడు కుటుంబానికి 2007 తోటి ఎస్ ఎస్ సి బ్యాచ్ ఫ్రెండ్స్ ఆర్థిక సాయం అందజేత...!

2007 టెన్త్ క్లాస్ బ్యాచ్ ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తూ కంటతడి పెట్టుకున్న స్నేహితులు కుటుంబ సభ్యులు..!

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




గోనెగండ్ల కర్నూలు జిల్లా మండల కేంద్రమైన గోనెగండ్లలోని గద్వాల గేరి రామయ్య కుమారుడు రమేష్ నాయుడు గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. చిన్ననాటి నుండి కలిసిమెలిసి తిరిగి అన్ని విధాల స్నేహబంధాన్ని అలుముకున్న ఎస్ ఎస్ సి 2007 బ్యాచ్ విద్యార్థులు( ఫ్రెండ్స్) 4 తమ మిత్రుడు రమేష్ తమ మధ్య లేడన్న విషయమును జీర్ణించుకోలేక, తమతో పాటు తమలో ఒకడుగా ఉన్నాడు అని రమేష్ కుటుంబానికి అన్ని విధాలుగా 2007 ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థులందరూ 90 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని భార్య వారి పిల్లలపై ఫిక్స్ డిపాజిట్ చేసినట్లు తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో రమేష్ కుటుంబ ంలోని పిల్లలకు చదువుకునేందుకు తగిన ఆర్థిక సహాయ సలహాలు కూడా మా వంతు కృషి మిత్రుడు కుటుంబానికి ఉంటాయని అన్నారు. అలాగే రమేష్ నాయుడు ఫోటో జ్ఞాపికను వారి తండ్రి రామయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల గేరి రంగముని నాయుడు, ఎంపీపీ నసురుద్దీన్ మనవడు ఇమ్రాన్ భాష, గంజల్ల అల్ల బకాష్, కడియాల వెంకటేశ్వర్లు, నగిరి షబ్బీర్, నగిరి చాంద్ బాషా, నందవరం శిక్షావలి, మహబూబ్, ఆర్.ఎం.పి సలీం, మనోహర్ రెడ్డి, బొగ్గు రమేష్, గంజహళ్లి , రాము, తదితర మిత్రులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో ఎమ్మిగననూర్ నారాయణ విద్యార్థుల ప్రభంజనం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు ఏప్రిల్ 14 సోమవారం**



పట్టణంలో, ఏప్రిల్ 12 ఏపీ లో 2024-2025 విద్య సంత్సరం లో ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకెండ్ ఇయర్ ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం శనివారము విడుదల చేసింది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని నారాయణ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ఫస్ట్, సెకెండ్ ఇయర్ ఫలితాలలో నారాయణ కాలేజీ విద్యార్థులు టౌన్ టాపర్స్ గా నిలిచారు. మొదటి సంత్సరం ఎంపీసీ లో సౌమ్య 465/470, రాజ్యలక్ష్మి 462/470,రంజిత్ రెడ్డి 462/470 మార్కులు సాధించి టౌన్ టాపర్లు గా నిలిచారు. మొదటి సంత్సరం బైపీసీ గ్రూప్ లో కే అభినయ 435/440, సఫియా మాహిన్ 429/440 మార్కులు సాధించి,ద్వితీయ సంత్సరం ఎంపీసీ గ్రూప్ లో గిరివర్ధన్ సాయి 984/1000, జీ గాయత్రి 983/1000, ఎన్ శివాని 983/1000 మార్కులు సాధించి టౌన్ టాపర్లు గా నిలిచారు. ద్వితీయ సంత్సరం బైపీసీ గ్రూప్ లో పి నికిత శ్రీ 985/1000,గౌసియా అంజుమ్ 960/1000 మార్కులు సాధించి టౌన్ టాపర్లు గా నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపక బృందానికి నారాయణ కళాశాల డిజీఎం గోవర్దన్ రెడ్డి, డీన్ ఆంజనేయ

ఉత్తేజిత దినపత్రిక





# ఇన్వెస్టర్ల సంపదను డబుల్ చేసిన మ్యూచువల్ ఫండ్లు ఇవే..

మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ వారి సంఖ్య ఏటా పెరుగుతోందని చెప్పొచ్చు. గత నెలలో ఏకంగా రూ. 26,866 కోట్ల మేర పెట్టుబడులు రావడం విశేషం. న్యూ ఫండ్ ఆఫర్, థీమ్యాటిక్ ఫండ్స్ దీంట్లో కీలక పాత్ర వహించాయి. అయితే ఇప్పుడు మ్యూచువల్ ఫండ్స్‌లో గత 3 సంవత్సరాల వ్యవధిలో ఇన్వెస్టర్ల సంపదను రెట్టింపు చేసిన స్కీమ్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఈక్విటీ మార్కెట్లలో దేశీయ ఇన్వెస్టర్ల పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతోంది. పెట్టుబడిదారుల్లో ఆసక్తి పెరుగుతున్న క్రమంలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు ప్రతి ఏటా పెరుగుతున్నాయి. గత నెలలో రూ. 26,866 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. జనవరి వచ్చిన రూ. 21 వేల కోట్లతో పోలిస్తే ఫిబ్రవరిలో 23 శాతం పెరిగాయి. ఇక మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ ఫిబ్రవరి చివరి నాటికి రూ. 54,54,214.13 కోట్లకు పెరిగింది. ముఖ్యంగా సిప్ ద్వారా వస్తున్న పెట్టుబడులే పెరిగాయి. కొత్త సిప్ అకౌంట్లు గత నెలలో 49,79,431 ప్రారంభం కావడం విశేషం. మ్యూచువల్ ఫండ్లతో బంపర్ రిటర్న్స్ వస్తాయని తెలిసిందే. ఇక్కడ కాంపౌండ్ ఇంట్రెస్ట్ కీలక పాత్ర పోషిస్తుంటుంది. వడ్డీపై వడ్డీ రావడంతో ఏటా రాబడి పెరుగుతూనే ఉంటుంది. స్టాక్ మార్కెట్లతో పోలిస్తే ఇక్కడ రిస్క్ కాస్త తక్కువ ఉంటుందని చెప్పొచ్చు. అందుకే దీంట్లో ఎక్కువగా సిప్ (క్రమానుగత పెట్టుబడులు) పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఇప్పుడు గడిచిన మూడేళ్లలో పెట్టుబడిదారుల సంపదను రెట్టింపు చేసినటువంటి ఫండ్ స్కీమ్స్ ఏమున్నాయో చూద్దాం.

క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్.. మ్యూచువల్ ఫండ్లలో క్వాంట్ స్కీమ్‌కు మంచి డిమాండ్ ఉంటుంది. ఎక్కువ రిటర్న్స్ ఇందులో వస్తుంటాయి. 3 సంవత్సరాల వ్యవధిలో క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్ 196 శాతం రిటర్న్స్ అందించింది. అంటే ఇక్కడ రూ. లక్ష పెట్టుబడి రూ. 2.95 లక్షలుగా మారింది.

క్వాంట్ మిడ్ క్యాప్ ఫండ్.. ఇది మూడేళ్ల కాలంలో 158 శాతం రిటర్న్స్ అందించగా.. రూ. లక్ష పెట్టుబడిని రూ. 2.58 లక్షలు చేసింది. క్వాంట్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ - 3 సంవత్సరాల్లో ఈ స్కీమ్ 144 శాతం రిటర్న్స్ అందించగా.. లక్ష పెట్టుబడి పెట్టిన వారికి రూ. 2.43 లక్షలొచ్చాయి.

నిప్పన్ ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్- ఇది 143 శాతం రిటర్న్స్ ఇచ్చింది. లక్ష పెట్టుబడిని మూడేళ్లలోనే రూ. 2.43 లక్షలుగా మలిచింది. స్మాల్ క్యాప్ ఫండ్ మూడేళ్లలో 138 శాతం రిటర్న్స్ ఇవ్వగా లక్షకు రూ. 2.38 లక్షలొచ్చాయి.

క్వాంట్ ఈఎల్ఎస్ఎస్ టాక్స్ సేవర్ ఫండ్ కూడా 3 సంవత్సరాల కాలంలో 134 శాతం పెరగ్గా.. లక్ష పెట్టుబడిని రూ. 2.33 లక్షలు చేసింది.

మోతీలాల్ ఓస్వాల్ మిడ్ క్యాప్ ఫండ్ 132 శాతం రిటర్న్స్ అందించగా.. లక్ష పెట్టుబడిపై రూ. 2.32 లక్షలొచ్చాయి. స్మాల్ క్యాప్ ఫండ్‌లో రూ. లక్షపై రూ. 2.26 లక్షలొచ్చాయి. అంటే ఇక్కడ 127 శాతం రిటర్న్స్ మూడేళ్లలోనే పొందారు ఇన్వెస్టర్లు. క్వాంట్ లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్- 3 సంవత్సరాల కాలంలో ఈ మ్యూచువల్ ఫండ్ స్కీమ్ 125 శాతం లాభాలు ఇవ్వగా.. రూ. లక్ష పెట్టినోళ్లకు రూ. 2.25 లక్షలు అందాయి. ఫ్రాంక్లిన్ ఇండియా స్మాలర్ కంపెనీస్ ఫండ్ 3 ఏళ్లకు 122 శాతం రిటర్న్స్ అందించగా లక్ష పెట్టుబడిని రూ. 2.21 లక్షలుగా మలిచింది.

# వారి కోసం ఎస్‌బీఐ స్పెషల్ స్కీమ్.. ఎక్కువ వడ్డీ దీంట్లోనే..

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కస్టమర్ల కోసం ఎన్నో రకాల స్కీమ్స్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తూ స్పెషల్ పథకాలు కూడా ప్రవేశపెట్టింది. వీటిల్లో అమృత్ కలశ్, సర్వోత్తమ్ ఎఫ్‌డీ, ఎస్‌బీఐ వీకేర్ వంటి స్కీమ్స్ వంటివి ఉన్నాయి. సీనియర్ సిటిజెన్ల కోసం ఉద్దేశించిన వీకేర్ పథకం గురించి ఇప్పుడు చూద్దాం. సీనియర్ సిటిజెన్ల కోసమే భారతీయ స్టేట్ బ్యాంక్ ఒక స్పెషల్ స్కీమ్ తీసుకొచ్చింది. అదే వీకేర్. సీనియర్ సిటిజెన్లకు ఈ పథకంలో భాగంగా రెగ్యులర్ డిపాజిట్లతో పోలిస్తే అధిక వడ్డీ అందిస్తుంది. 5 సంవత్సరాల నుంచి పదేళ్ల వ్యవధి డిపాజిట్లపై ప్రస్తుతం ఈ స్కీంలో ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తోంది ఎస్‌బీఐ. ఈ స్కీమ్స్‌ను పరిమిత కాలవ్యవధితో తీసుకొస్తుంటాయి. ఇందులో చేరేందుకు గడువు ముగుస్తోంది. గతంలో కస్టమర్ల డిమాండ్ నేపథ్యంలో పలుమార్లు ఈ పథకాల గడువుల్ని పొడిగించిన ఎస్బీఐ.. మరి ఇప్పుడు పొడిగిస్తుందో లేదో చెప్పడం కష్టం. ప్రస్తుతానికి అయితే 2024, మార్చి 31 వరకు మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉంది. ఈ మేరకు బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంది. ఫ్రెష్ డిపాజిట్స్ సహా రెనివల్ చేసుకునేవారికి కూడా ఈ స్కీమ్ వర్తిస్తుందని ఎస్బీఐ వెల్లడించింది. సాధారణంగా ఎస్‌బీఐ సహా ఇతర ఏ బ్యాంకులు అయినా జనరల్ సిటిజెన్లతో పోలిస్తే సీనియర్ సిటిజెన్లకు 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ ఎక్కువ అందిస్తుంటాయి. కూడా అలాగే ఆఫర్ చేస్తోంది. ఈ బ్యాంకు ఇప్పుడు సీనియర్ సిటిజెన్లకు వారం రోజుల నుంచి 10 సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై కనిష్టంగా 4 శాతం నుంచి 7.50 శాతం వరకు వడ్డీ అందిస్తోంది. అత్యధికంగా ఎస్బీఐ వీకేర్ స్పెషల్ ఎఫ్‌డీపైనే 7.50 శాతం వడ్డీ అందిస్తోంది. వీకేర్ స్పెషల్ ఎఫ్డీ టెన్యూర్ 5 నుంచి 10 ఏళ్లుగా ఉంటుంది. ఈ టెన్యూర్ డిపాజిట్‌పైనే అత్యధిక వడ్డీ అందుతోంది. దీంట్లో రూ. లక్ష జమ చేస్తే ఎంతొస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం. ఉదాహరణకు ఎస్బీఐ వీకేర్ స్కీమ్‌లో ఐదేళ్ల టెన్యూర్‌కు ఇప్పుడు రూ. లక్ష డిపాజిట్



చేసినట్లయితే ప్రస్తుతం ఉన్న 7.50 శాతం వడ్డీ లెక్కన మెచ్యూరిటీకి మీ చేతికి రూ. 44,995 వడ్డీ వస్తుంది. మీ చేతికి మొత్తం రూ. 1,44,995 అందుతుంది. అదే రూ. 5 లక్షలు డిపాజిట్ చేసినట్లయితే వడ్డీతో కలిపి మీ చేతికి రూ. 7,24,974 వస్తుంది.

ఇక ఈ బ్యాంకుల గురించి చూస్తే సీనియర్ సిటిజెన్లకు 7 నుంచి 45 రోజుల డిపాజిట్లపై 4 శాతం వడ్డీ, 46 రోజుల నుంచి 179 రోజుల పై 5.25 శాతం వడ్డీ వస్తుంది. 180-210 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 6.25 శాతం వడ్డీ, 211 రోజుల నుంచి ఏడాది లోపు డిపాజిట్లపై 6.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఏడాది నుంచి రెండేళ్ల డిపాజిట్లపై 7.30 శాతం, రెండేళ్ల నుంచి మూడేళ్ల డిపాజిట్లపైనా 7.50 శాతం వడ్డీ అందుతోంది. ఎస్‌బీఐ ఇతర స్పెషల్ స్కీమ్స్ విషయానికి వస్తే 400 రోజుల టెన్యూర్‌తో ఎస్‌బీఐ అమృత్ కలశ్ పథకం ఉంది. దీంట్లో రెగ్యులర్ సిటిజెన్లకు 7.10 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.60 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఈ స్కీం లాస్ట్ డేట్ కూడా 2024, మార్చి 31గానే ఉంది. ఎస్‌బీఐ గ్రీన్ డిపాజిట్లను కూడా ఆఫర్ చేస్తోంది. ఇందులో సీనియర్ సిటిజెన్లకు 1111, 1777, 2222 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై వరుసగా 7.15 శాతం, 7.15 శాతం, 7.40 శాతం వడ్డీ వస్తోంది. సీనియర్ సిటిజెన్లకు ఎస్‌బీఐ సర్వోత్తమ్ ఎఫ్‌డీ కింద ఏడాది టెన్యూర్‌పై 7.60 శాతం, రెండేళ్ల టెన్యూర్‌పై 7.90 శాతం వడ్డీ అందుతోంది.

# సిబిల్ స్కోరు లేకున్నా ఈజీగా రుణం పొందొచ్చు

భారత్‌లోని అన్ని బ్యాంకుల్లో దాదాపు అన్ని రకాల లోన్లు అందుబాటులో ఉంటాయి. హెూం లోన్, వెహికిల్ లోన్, పర్సనల్ లోన్ ఇలా ఏది కావాలన్నా సిబిల్ స్కోరు అనేది తప్పనిసరి అన్న సంగతి తెలిసిందే. అయితే సిబిల్ స్కోరు లేకుండా కూడా పర్సనల్ లోన్ పొందే అవకాశం ఉంటుందా. క్రెడిట్ స్కోరు లేకున్నా కొన్ని ప్రత్యేక అంశాల్ని పరిగణనలోకి తీసుకొని లోన్లు అందిస్తుంటాయి. అత్యవసర సమయాల్లో డబ్బు కావాలంటే పర్సనల్ లోన్లు ఉపయోగకరంగా ఉంటాయని చెప్పొచ్చు. తక్షణమే లోన్ కావాలంటే.. బ్యాంకులు మొదట చెక్ చేసేది అర్హతలు. అర్హతల విషయానికి వస్తే మొదట మంచి ఆదాయం ఉండాలి. మంచి సిబిల్ స్కోరు ఉండాలి. ఏ బ్యాంక్ అయినా లోన్ ఇచ్చే ముందు.. సదరు దరఖాస్తుదారు క్రెడిట్ హిస్టరీ (రుణ చరిత్ర) తెలుసుకుంటుంది. గతంలో మీరు తీసుకున్న లోన్ వివరాలు, గత చెల్లింపుల చరిత్ర, క్రెడిట్ కార్డుల వినియోగం ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని లోన్




ఇవ్వాలా వద్దా అని చూస్తుంటాయి. అయితే సిబిల్ స్కోరు లేకుండా లోన్ పొందొచ్చా? ఈ ఛాన్స్ ఉంది. అదెలాగో చూద్దాం.

సిబిల్ స్కోరు లేకున్నా లోన్ ఇవ్వాలంటే బ్యాంకులు రిస్క్‌గా భావిస్తాయి. అయితే కొన్ని బ్యాంకులు, ఇతర నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు మాత్రం సిబిల్ స్కోరు లేకున్నా లోన్ ఆఫర్ చేస్తుంటాయి. దీని కోసం కొన్ని ప్రత్యేక పద్ధతుల్ని అనుసరిస్తుంటాయి.ఇక్కడ మీరు లోన్ తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని.. మీ శాలరీ స్లిప్స్, బ్యాంక్ స్టేట్‌మెంట్స్‌ను బట్టి అంచనా వేసి లోన్ మంజూరు చేయొచ్చు. మీకు ఏదైనా బ్యాంకులో శాలరీ అకౌంట్ ఉంటే.. మీ ఆర్థిక లావాదేవీల కు సంబంధించి రికార్డులు, వివరాలు వాటి దగ్గరే ఉంటాయి. ఇక్కడ ప్రీఅప్రూవ్డ్ లోన్లు లభించే అవకాశం ఉంటుంది. లోన్ ప్రాసెస్ కూడా వేగంగా జరుగుతుంది. కొన్ని రుణదాతలు సంప్రదాయ క్రెడిట్ స్కోరు కాకుండా ఇతర పద్ధతుల్ని అనుసరిస్తుంటాయి. మీ డిజిటల్ బ్యాంకింగ్ హిస్టరీ కావొచ్చు లేదా మీరు యుటిలిటీ బిల్స్ పేమెంట్ చేయడం వంటివాటిని పరిశీలిస్తాయి.మీ క్రెడిట్ స్కోరుతో పని లేకుండా గ్యారంటర్ సాయంతో లోన్ పొందొచ్చు. మీరు గ్యారంటర్‌గా పెట్టుకున్న వ్యక్తి రుణ చరిత్ర బాగుంటే సరిపోతుంది. మీకు సరైన క్రెడిట్ స్కోరు లేకపోయినా.. స్థిర ఆదాయం ఉందని నిరూపించగలిగితే రుణ సంస్థలు లోన్లు ఆఫర్ చేస్తాయి. దీని కోసం బ్యాంక్ స్టేట్‌మెంట్లు, ఆదాయపు పన్ను రిటర్న్స్ వంటివి సమర్పించాలి. ప్రధానంగా మీరు ఆర్థిక



క్రమశిక్షణ కలిగి ఉన్నారా లేదా అనే విషయమే చూస్తాయి.

ఇబ్బందులివే.. క్రెడిట్ స్కోరు చెక్ చేయకుండా రుణ సంస్థలు లోన్లు ఇచ్చేముందు మీరు కొన్ని అంశాల్ని పరిశీలించాల్సి ఉంటుంది. ఇక్కడ వడ్డీ రేట్లు ఇతర వాటితో పోలిస్తే ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. క్రెడిట్ స్కోరు 750 కంటే మెరుగ్గా ఉంటే చాలా బ్యాంకుల్లో తక్కువ వడ్డీకే లోన్లు వస్తాయి. సిబిల్ స్కోరు లేని సమయంలో రుణ దాతలు.. టెన్యూర్ ఎక్కువ కాలం ఇవ్వవు. అంటే తక్కువ కాలంలో నెలవారీగా పెద్ద మొత్తంలో ఈఎంఐలు చెల్లించాల్సి వస్తుంది. ఇది ఆర్థికంగా ఇబ్బందుల్ని సృష్టించే అవకాశం ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజులు సహా ఇతర టర్మ్స్ అండ్ కండీషన్స్ పేరిట ఎక్కువ రుసుములు వసూలు చేసే రిస్క్ ఉంటుంది.

# 93 ఏళ్ల వయసులో ఐదో పెళ్లి చేసుకోనున్న బిలియనీర్..

93 ఏళ్ల వయసులో పెళ్లికి సిద్ధమై బిజినెస్‌మెన్, బిలియనీర్ అయిన రూపర్ట్ మర్డోక్ మరోసారి వార్తల్లోకి ఎక్కారు. ఇప్పటికే నలుగురిని పెళ్లి చేసుకుని వారితో విడాకులు తీసుకున్న రూపర్ట్ మర్డోక్ ఐదోసారి పెళ్లికి సిద్ధం అయ్యారు. ఇటీవలే తన ప్రియురాలు 67 ఏళ్ల ఎలీనా జుకోవాతో ఎంగేజ్‌మెంట్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది జూన్‌లో వీరిద్దరూ పెళ్లి చేసుకోనున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి.



ఫేమస్ ఆస్ట్రేలియన్-అమెరికన్ బిజినెస్‌మెన్, మీడియా టైకూన్, బిలియనీర్ రూపర్ట్ మర్డోక్ మరో పెళ్లికి సిద్ధం అయ్యారు. ఇప్పటికే 4 పెళ్లిళ్లు, 5 ఎంగేజ్‌మెంట్‌లు చేసుకున్న రూపర్ట్ మర్డోక్.. తాజాగా మరో ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. ఇప్పటికే నలుగురు భార్యలకు విడాకులు ఇచ్చిన రూపర్ట్ మర్డోక్.. 93 ఏళ్ల వయసులో ఐదో వివాదం చేసుకునేందుకు రెడీ అయ్యారు. తన స్నేహితురాలు, 67 ఏళ్ల ఎలీనీ జుకోవాను మనువాడనున్నారు. వీరికి ఇటీవలె ఎంగేజ్‌మెంట్ కూడా జరిగినట్లు అమెరికా మీడియా వెల్లడించింది. దీంతో ఈ వివాహానికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్‌గా మారాయి. కాలిఫోర్నియాలోని తన ఎస్టేట్‌లో రూపర్ట్ మర్డోక్, ఎలీనీ జుకోవాను ఈ ఏడాది జూన్‌లో వివాహం చేసుకోనున్నట్లు ఆ మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. ఇప్పటికే ఈ పెళ్లి వేడుకకు హాజరయ్యేవారికి ఆహ్వాన పత్రికలు కూడా పంపించినట్లు సమాచారం. రూపర్ట్ మర్డోక్‌కు ఇప్పటికే 4 పెళ్లిళ్లు, 5 ఎంగేజ్‌మెంట్లు అయ్యాయి. గత సంవత్సరం ఆన్ లెస్లీ స్మిత్‌తో రూపర్ట్ మర్డోక్‌కు ఎంగేజ్‌మెంట్ కాగా.. నెల రోజుల లోపే వారిద్దరూ విడిపోయారు. దీంతో వారికి పెళ్లి జరగలేదు. దీంతో ఈ ప్రస్తుతం ఆరో ఎంగేజ్‌మెంట్ కాగా.. జూన్‌లో ఐదో వివాహం జరగనుంది.

కొన్ని నెలల కిందట రూపర్ట్ మర్డోక్‌కు మాజీ భార్య విన్‌డీ డెంగ్ ఇచ్చిన ఓ పార్టీలో ఎలీనీ జుకోవా.. ఆయనకు పరిచయం అయ్యారు. అప్పటి నుంచి వీరిద్దరూ డేటింగ్‌లో ఉండగా.. తాజాగా ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. త్వరలోనే పెళ్లి కూడా చేసుకోనున్నారు. రష్యాకు చెందిన ఎలీనీ జుకోవా.. అమెరికాకు వలస వచ్చి స్థిరపడ్డారు. ఎలీనీ జుకోవాకు గతంలో మాస్కో ఆయిల్ బిలియనీర్ అయిన అలెగ్జాండర్‌తో పెళ్లి చేసుకుంది. వీరిద్దరికీ పుట్టిన కుమార్తె దాషా.. రష్యన్ ఓలిగార్క్‌ను వివాహం చేసుకోగా.. వారు తర్వాత విడాకులు తీసుకున్నారు. ఇక రూపర్ట్ మర్డోక్ విషయానికి వస్తే.. ఆయన మొట్టమొదట ఆస్ట్రేలియాకు చెందిన పాట్రిషియా బుకర్ అనే మహిళను పెళ్లి చేసుకోగా.. 1960 ల్లో వారు విడాకులు తీసుకుని దూరం అయ్యారు. ఆ తర్వాత జర్నలిస్ట్ అన్నా మరియా మన్‌ను పెళ్లి చేసుకుని విడిపోయారు. అనంతరం చైనా వ్యాపారవేత్త విన్‌డీ డెంగ్‌ను వివాహం చేసుకున్న రూపర్ట్ మర్డోక్ ఆమెకు కూడా విడాకులు ఇచ్చారు. ఆ తర్వాత అమెరికా మోడల్ జెర్రీ హాల్‌ను పెళ్లి చేసుకున్నా.. చివరికి ఆమెతో కూడా విడిపోయారు. ఇక తన రెండో భార్య జర్నలిస్ట్ అన్నా మరియా మన్ నుంచి విడిపోయిన సమయంలో రూపర్ట్ మర్డోక్ చెల్లించిన భరణం.. అత్యంత ఖరీదైన భరణాల్లో ఒకటిగా నిలిచింది. అప్పుడు 1.7 బిలియన్ డాలర్ల ఆస్తిని భరణంగా రాసి ఇచ్చినట్లు సమాచారం. 1950 ల్లో మీడియా కెరీర్‌ను ఆరంభించిన రూపర్ట్ మర్డోక్.. న్యూస్ ఆఫ్ ది వరల్డ్, ది సన్ న్యూస్ పేపర్లను ప్రారంభించారు. ఆ తర్వాత అమెరికాలో స్థిరపడి న్యూయార్క్ పోస్ట్, వాల్ స్ట్రీట్ జర్నల్ వంటి పబ్లికేషన్ సంస్థలను కొనుగోలు చేశారు. 1996 లో ఫాక్స్ న్యూస్‌ను ప్రారంభించిన రూపర్ట్ మర్డోక్.. 2013 లో న్యూస్‌కార్ప్ సంస్థను స్థాపించారు. ఇక తన కెరీర్‌లో అనేక వివాదాలు ఎదుర్కొన్న మర్డోక్.. 2011లో ఫోన్ హ్యాకింగ్ కుంభకోణం కారణంగా న్యూస్ ఆఫ్ ది వరల్డ్ పత్రికను మూసివేశారు. ఇక 2023 సెప్టెంబరులో తన వ్యాపారాలు మొత్తాన్ని కుమారులకు అప్పగించిన రూపర్ట్ మర్డోక్.. ప్రస్తుతం ఆయా సంస్థలకు గౌరవ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు.

**ఎలీనీ జుకోవాకు గతంలో మాస్కో ఆయిల్ బిలియనీర్ అయిన అలెగ్జాండర్‌తో పెళ్లి చేసుకుంది. వీరిద్దరికీ పుట్టిన కుమార్తె దాషా.. రష్యన్ ఓలిగార్క్‌ను వివాహం చేసుకోగా.. వారు తర్వాత విడాకులు తీసుకున్నారు. ఇక రూపర్ట్ మర్డోక్ విషయానికి వస్తే.. ఆయన మొట్టమొదట ఆస్ట్రేలియాకు చెందిన పాట్రిషియా బుకర్ అనే మహిళను పెళ్లి చేసుకోగా.. 1960 ల్లో వారు విడాకులు తీసుకుని దూరం అయ్యారు.**

# భారత్ అంటే అదే భయం, అదే అక్కసు.. 'జీ4 మోడల్' సాక్షిగా బుద్ధి బయటపెట్టిన పాకిస్థాన్

ఈ ప్రపంచంలో భారత్ ఎదుగుదలను జీర్ణించుకోని దేశాల జాబితా తీస్తే పాకిస్థాన్ ముందు ఉంటుంది. ఆ తర్వాతి స్థానం చైనాది అనుకోండి.. అది వేరే విషయం. ఐక్యరాజ్య సమితి సాక్షిగా.. భారత్ వ్యతిరేకతను పాకిస్థాన్ మరోసారి బయటపెట్టుకుంది. భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టాలని భారత్ సహా మిగతా దేశాలు డిమాండ్ చేస్తుండగా.. మన దేశానికి ఎక్కడ శాశ్వత సభ్యత్వం దక్కుతుందోనని పాకిస్థాన్ తెగ గింజుకుంటోంది. ఐరాసలో పాక్ రాయబారి స్పందనే దీనికి నిదర్శనం. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టాలని భారత్‌తోపాటు మిగతా దేశాలు ఎప్పటి నుంచో కోరుతున్న సంగతి తెలిసిందే కదా. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐక్యరాజ్య సమితి ఏర్పాటు కాగా.. నాటి పరిస్థితులకు అనుగుణంగా భద్రతా మండలిలో ఐదు దేశాలకు శాశత్వ సభ్యత్వం కల్పించగా.. మరో పది దేశాలకు తాత్కాలిక సభ్యత్వం ఉంది. అయితే ఈ 80 ఏళ్లలో ప్రపంచం ఎంతగానో మార్పులొచ్చాయి. కొత్త ఆర్థిక శక్తులు పుట్టుకొచ్చాయి. దీంతో భద్రతా మండలిలో మార్పులు చేయాలని చాలా ఏళ్లుగా ప్రపంచ దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్యదేశాలైన అమెరికా, రష్యా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, చైనాలకు మాత్రమే వీటో అధికారం ఉంది. ఈ ఐదు దేశాల్లో ఏ ఒక్క దేశమైనా సరే తనకున్న 'వీటో' అధికారంతో కీలక తీర్మానాలకు అడ్డు తగలొచ్చు. భద్రతా మండలిని విస్తరిస్తే.. ప్రపంచంలోకెల్లా అత్యధిక జనాభా ఉన్న, ప్రపంచంలోని ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్‌కు కచ్చితంగా అందులో చోటు కల్పించాలి. ఇది ఇష్టం లేని చైనా ఏవేవో సాకులు చెబుతోంది. భారత్‌తోపాటు జపాన్, బ్రెజిల్, జర్మనీ దేశాలు జీ4 కూటమిగా ఏర్పాటై.. భద్రతా మండలిలో సంస్కరణల పట్ల స్వరం వినిపిస్తున్నాయి. ఈ నాలుగు దేశాల తరఫున తరఫున ఐక్యరాజ్య సమితిలోని భారత రాయబారి రుచిరా కాంబోజ్ 'జీ-4 మోడల్' గురించి మిగతా సభ్య దేశాలకు వివరించారు. భద్రతా మండలి సంస్కరణపై ప్రభుత్వాల మధ్య చర్చ (ఇంటర్‌గవర్నమెంటల్ నెగోషియేషన్స్ ఆన్ సెక్యూరిటీ కౌన్సిల్ రిఫార్మ్స్ - ఐజీఎన్)ల్లో పాల్గొన్న సందర్భంగా రుచిరా జీ-4 మోడల్



గురించి ప్రసంగించారు.

1945 నాటి భౌగోళిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా భద్రతా మండలి ఏర్పాటైందని.. అప్పటితో పోలిస్తే ప్రపంచంలో ఎన్నో మార్పులొచ్చాయని భారత్ స్పష్టం చేసింది. దీంతో భద్రతా మండలిని విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపింది. ప్రస్తుతం భద్రతా మండలిలో 15 దేశాలకు సభ్యత్వం ఉండగా.. దీన్ని 25-26కు పెంచాలని సూచించింది. కొత్తగా ఆరు దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించాలని.. ప్రస్తుతమున్న పది దేశాలకు అదనంగా మరో 4 లేదా 5 దేశాలకు తాత్కాలిక సభ్యత్వం కల్పించాలని భారత్ డిమాండ్ చేసింది. ఆఫ్రికా, ఆసియా నుంచి రెండు దేశాలు చొప్పున, లాటిన్ అమెరికా అండ్ కరేబియన్ దేశాల నుంచి ఒక దేశానికి, పశ్చిమ యూరప్ ఇతర ప్రాంతాల నుంచి మరో దేశానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలని భారత్ ప్రతిపాదించింది. అయితే ఏ దేశానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలనే విషయాన్ని మాత్రం జీ4 మోడల్ చెప్పడం లేదని భారత రాయబారి రుచిరా తెలిపారు. కొత్తగా శాశ్వత సభ్యత్వం పొందే దేశాలకు ఇప్పటి శాశ్వత సభ్యదేశాల్లాగే అన్ని హక్కులు, బాధ్యతలు ఉంటాయని.. అయితే వీటో విషయంలో సమీక్షించి ఓ నిర్ణయం తీసుకునే వరకు కొత్తగా సభ్యత్వం పొందే దేశాలు వీటోను ఉపయోగించవని జీ-4 మోడల్ పేర్కొంది. అంతే కాదు చైనా తనకున్న వీటో అధికారంతో సంస్కరణలకు అడ్డు తగిలే అవకాశం ఉండటంతో.. మండలి సంస్కరణల విషయంలో వీటో చేయడానికి అనుమతించొద్దని కూడా సూచించింది. వచ్చే ఏడాది ఐరాస 80వ వార్షికోత్సవం ఉన్న నేపథ్యంలో భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టడానికి ఇదే మంచి సమయమని.. ప్రపంచ దేశఆలు, భావితరాలు ఇంకెంతో కాలం ఎదురు చూడలేవని కాంబోజ్ స్పష్టం చేశారు. చారిత్రకంగా జరిగిన అన్యాయాలు మరింత పెరుగుతున్న నేపథ్యంలో.. వాటిని సరిచేయా ల్సిన అవసరం ఉందన్నారు. భారత్ ప్రతిపాదించిన జీ-4 మోడల్‌ను ఫ్రాన్స్ స్వాగతించగా.. అమెరికా సైతం సుముఖత వ్యక్తం చేసింది. భారత్ జీ-4 మోడల్‌ను ప్రజెంట్ చేయగానే.. పాకిస్థాన్ దాన్ని వ్యతిరేకించింది. భారత్‌కు శాశ్వత సభ్యత్వం దక్కడం ఏమాత్రం ఇష్టం లేని పాకిస్థాన్ మరోసారి తన బుద్ధిని బయటపెట్టుకుంది. జీ-4 మోడల్ అప్రజాస్వామికమని, దానికి జవాబుదారీతనం లేనిదని, అసమానతలను పెంచేలా ఉందని దాని వల్ల నష్టం తప్పితే లాభం లేదని ఐరాసలోని పాకిస్థాన్ రాయబారి మునీర్ అక్రమ్ ఆరోపించారు. భద్రతా మండలిలో మార్పులకు తాము వ్యతిరేకమని పాకిస్థాన్ తెలిపింది. భద్రతా మండలిలో మార్పులు చేయాలంటున్న జీ-4 దేశాల ప్రతిపాదన వెనుక ఆంతర్యం ఏంటని మునీర్ ప్రశ్నించారు. జీ-4 మోడల్ ప్రపంచాన్ని వ్యతిరేక దిశలో నడిపిస్తుందని.. కొత్తగా ఆరు దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించి.. 5 దేశాలకు మాత్రమే తాత్కాలిక సభ్యత్వం కల్పిస్తే.. శాశ్వత, తాత్కాలిక సభ్య దేశాల మధ్య నిష్పత్తి సగానికి తగ్గుతుందని.. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం పొందలేని మిగతా 182 దేశాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశాలు తగ్గుతాయని పాకిస్థాన్ రాయబారి చెప్పారు. ఇప్పుడున్న తాత్కాలిక సభ్య దేశాల సంఖ్యను పది నుంచి 15-16కి పెంచితే ప్రపంచ దేశాల ప్రాతినిధ్యం ఎలా తగ్గుతుందో ఆ పాకిస్థాన్ రాయబారికే తెలియాలి. పాకిస్థాన్ ఉద్దేశం మంచిదే అయితే.. తాత్కాలిక సభ్య దేశాల సంఖ్యను ఇంకా పెంచాలనే సూచన చేయాలని తప్పితే.. జీ-4 మోడల్‌నే తప్పుబట్టడం అనేది.. భారత్ పట్ల ఆ దేశానికి ఉన్న భయాన్ని బయటపెట్టేలా ఉంది తప్పితే మరొకటి కాదు.

# మెహందీ పెట్టుకుంటున్నారా.. ఎర్రగా పండేందుకు ఇలా చేయండి..



పండుగలు వచ్చాయంటే చాలు.. చాలా మంది మెహందీ పెట్టుకుంటారు. ఈ నేపథ్యంలోనే సంక్రాంతి పండుగకి మెహంది పెట్టుకున్నప్పుడు ఎర్రగా పండాలంటే ఏం చేయాలో తెలుసుకోండి. పండుగకి మెహందీ పెట్టుకుంటున్నారా.. ఎర్రగా పండేందుకు ఇలా చేయండి.. ప్రస్తుతం సంక్రాంతి టైమ్ వచ్చేసింది. పెళ్ళిళ్ళు, పండుగలు, శుభకార్యాల టైమ్‌లో మెహందీ పెట్టుకుంటే ఎర్రగా పండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవన్నీ కూడా నేచరల్‌గా ఇంట్లోనే ఫాలో అవ్వొచ్చు.

ముందు క్లీన్ చేయడం.. మెహందీ వేసుకునే ముందు చేతులు శుభ్రంగా క్లీన్ చేయాలి. చేతులపై మురికి మొత్తం పోవాలి. తర్వాత మెహందీ పెట్టుకుంటే చక్కగా పండుతుంది. అందుకోసం ముందుగానే సబ్బు, హ్యాండ్‌వాష్‌తో చేతులని క్లీన్ చేయాలి.



మాయిశ్చరైజర్ వద్దు.. అదే విధంగా, చేతులు కడుకున్న తర్వాత మాయిశ్చరైజర్ వాడొద్దు. దీని వల్ల మాయిశ్చరైజర్స్‌లోని కెమికల్స్ మెహందీ ఎర్రగా పండకుండా చేస్తాయి. కాబట్టి, దీనిని అవాయిడ్ చేయండి.



ఆరనివ్వడం.. మెహందీని నార్మల్‌గా సహజంగానే ఆరనివ్వాలి. తడి హెన్నాపై ఎలాంటివి అప్లై చేయొద్దు. పెట్టుకున్నాక నార్మల్‌గా ఆరనివ్వండి.



నిమ్మరసం, పంచదార.. అదే విధంగా మెహందీని ఎర్రగా పండేలా చేయడంలో నిమ్మరసం, పంచదార బాగా హెల్ప్ చేస్తాయి. ఇందుకోసం ముందుగా నిమ్మరసం తీసుకుని అందులో పంచదార వేసి బాగా కలపాలి. ఇది ఆరిన మెహందీపై అప్లై చేయాలి. దీని వల్ల మంచి రంగు వస్తుంది.



లవంగాల పొగ.. లవంగాలు కూడా మెహందీ రంగుని మంచి బ్రైట్‌గా చేయడంలో హెల్ప్ చేస్తాయి. ఇందుకోసం ఓ పాన్ తీసుకుని లవంగాలు వేసి సిమ్‌లో పెట్టి ఫ్రై చేయాలి. పొగ వస్తున్నప్పుడు చేతుల పెట్టండి. ఆ పొగ మెహందీకి తగిలేలా చూడండి. దీని వల్ల మంచి రంగు వస్తుంది.





# పంచదార బదులు..





సంక్రాంతి పండుగ రానే వచ్చింది. ఈ టైమ్‌లో చాలా మంది పిండివంటలు, స్వీట్స్ చేసుకుంటారు. ఈ టైమ్‌లో స్వీట్స్ తయారు చేసేందుకు ఆర్గానిక్ బెల్లం వాడడం మంచిది. దీని వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి. పండుగ వచ్చిందంటే చాలు.. ఇంట్లో చాలా మంది తియ్యని వంటలు చేస్తారు. వీటిని దేవునికి నైవేద్యంగా పెడతారు. అయితే, స్వీట్స్‌లో చాలా వరకూ పంచదార వేసే బదులు బెల్లం వాడుకోవచ్చు. దీని వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. అలాంటప్పుడు, తీపి వంటకాలు, స్నాక్స్ తయారు చేయాలంటే బెల్లం వాడాలి. ఎందుకంటే ఆరోగ్యానికి పంచదార కంటే బెల్లం మంచిది. ఇందులో ఆర్గానిక్ బెల్లం వాడడం మంచిది. .



ఇమ్యూనిటీ.. ఆర్గానిక్ బెల్లంలో జింక్, సెలీనియంలు పుష్కలంగా ఉంటాయి. పండుగల్లో తయారుచేసే వంటకాల్లో ఇలాంటి బెల్లం వాడితో ఇమ్యూనిటీ పెరుగుతుంది. దీని కారణంగా ఇన్ఫెక్షన్స్, వైరస్‌ల నుంచి మనల్ని మనం దూరం చేసుకోవచ్చు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ కారణంగా ఈ సమస్యలన్నీ దూరమవుతాయి. ఇందులో మినరల్స్, జింక్, సెలీనియంలు ఉంటుయి. ఇవన్నీ శరీరంలో మంటను కలిగించే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి ఆరోగ్యాన్ని కాపాడి ఇమ్యూనిటీని బలంగా చేస్తాయి.

జీర్ణ సమస్యలు దూరం.. ఈ బెల్లం తినడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. ముఖ్యంగా కడుపులోని జీర్ణ ఎంజైమ్స్ మెరుగ్గా అవుతాయి. ఎసిటిక్ యాసిడ్‌గా ఇవి మారతాయి. ఇవి జీర్ణ వ్యవస్థ సరిగ్గా జరిగేలా చూస్తాయి. అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు ఉన్నవారు ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో బెల్లం ముక్క వేసి పరగడపున తాగితే కడుపులోని మలినాలు బయటికి వెళ్ళిపోతాయి. దీని వల్ల మలబద్ధకం, జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

ఐరన్ కంటెంట్.. ఆర్గానిక్ బెల్లంలో ఐరన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. అందుకే పండుగల టైమ్‌లో తయారు చేసే స్వీట్స్‌లో, పాలు, టీ, కాఫీల్లో పంచదార బదులు ఆర్గానిక్ బెల్లం వేసుకుని తాగితే శరీరానికి అవసరమైన ఐరన్ అందుతుంది.

# గుడ్డుతో ఇలా మాస్క్ వేస్తే.. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది..!

ఈ రోజుల్లో లైఫ్‌స్టైల్ మార్పులు, ఒత్తిడి, కాలుష్యం కారణంగా.. హెయిర్ సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. జుట్టు సమస్యలకు చెక్ పెట్టడానికి.. గుడ్డు ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. మీ హెయిర్ కేర్‌లో గుడ్డు ఎలా యాడ్ చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.



గుడ్డు పోషకాల స్టోర్‌హౌస్. గుడ్డులో అత్యవసరమైన 9 అమైనో యాసిడ్స్, ఫోలేట్, సెలీనియం, ఫాస్ఫరస్, విటమిన్ ఎ, విటమిన్ బి2, విటమిన్ బి5, విటమిన్ బి12, విటమిన్ డి, ప్రొటీన్ ఉంటాయి. అందుకే రోజూ గుడ్డు తినాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు. గుడ్డు హెయిర్ కేర్‌లోననూ సహాయపడుతుంది. ఇందులోని బోలెడు పోషకాలు జుట్టుకు రక్షణను ఇస్తాయి. పచ్చసొన వెంట్రుకలకు మృదుత్వాన్ని ఇస్తే.. విటమిన్ ఎ, కె, బయోటిన్‌లు హెయిర్ గ్రోత్‌ను ప్రోత్సహిస్తుంది. మీ హెయిర్ కేర్‌లో గుడ్డును ఎలా యాడ్ చేసుకోవాలో ఈ స్టోరీలో చూసేయండి.



జుట్టు బాగా పెరగాలంటే.. మీకు హెయిర్ ఫాలో ఎక్కువగా ఉంటే.. ఆ సమస్యకు చెక్ పెట్టడానికి గుడ్డు ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. హెయిర్ ఫాల్‌ను కంట్రోల్ చేయడానికి గిన్నెలో గుడ్డును పగలగొట్టాలి. దీంట్లో రెండు పెద్ద చెంచాల చొప్పున కొబ్బరి, ఆలివ్, పెద్ద చెంచా లావెండర్ నూనె వేసి బాగా మిక్స్ చేయాలి. దీన్ని మాడుకు పట్టించి ఇరవై నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తే జుట్టు చక్కగా పెరుగుతుంది. జుట్టు ఆరోగ్యంగా కూడా ఉంటుంది.

చుండ్రు సమస్య పోవాలంటే.. శీతాకాలంలో చుండ్రు సమస్య ఎక్కువగా ఉంటుంది. చుండ్రు సమస్యను దూరం చేయడానికి.. గుడ్డు ప్రభావవంతంగా పనిచేస్తుంది. గుడ్డును పచ్చతొనతో సహా తీసుకుని.. గిలకొట్టండి. దానిలో కొంచెం నిమ్మరసం వేయండి. దీన్ని తలకు అప్లై చేసి.. ఇరవై నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వతా మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి. ఇది జుట్టుని బలంగా మారుస్తుంది. చుండ్రునూ తగ్గిస్తుంది.

జుట్టుకు తేమనందించండి.. చలికాలంలో జుట్టు పొడిగా మారుతుంది. జుట్టుకు తేమనందించడానికి.. ఒక కోడిగుడ్డు మిశ్రమంలో కొద్దిగా ఆలివ్ నూనె వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు, కుదుళ్లకు పట్టించి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వత మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి. ముఖ్యంగా గుడ్డులోని పచ్చసొన జుట్టుకు పటుత్వాన్ని అందించి దృఢంగా చేస్తుంది. అంతేకాదు, జుట్టుకు మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది.



పట్టులాంటి జుట్టు కోసం.. జుట్టు మృదువుగా, పట్టులా మార్చడానికి గుడ్డు సహాయపడుతుం ది. ఓ గుడ్డు కొట్టి దాంట్లో టేబుల్ స్పూన్ ఆవనూనె, రెండు చెంచాల కలబంద గుజ్జు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి రాసి, గంట య్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే... జుట్టు రాలడం తగ్గుతుంది. మృదువుగా, సిల్కీగా, నిగారింపుతో కనిపిస్తుంది. శీతాకాలం లో ఎక్కువగా ఇబ్బంది పెట్టే సమస్యల్లో.. స్లిట్ ఎండ్స్ ఒకటి. జుట్టు చిట్లిపోతే.. పచ్చసొనలో కొంచెం కొబ్బరినూనె, తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు పట్టించి మర్దనా చేయండి. తర్వాత తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. జుట్టు బలంగా, మృదువుగా మారుతుంది. అలాగే జుట్టు చిట్లిపోయే సమస్య దూరమవుతుంది.



# ఆహారంలో చేర్చుకుంటే.. గుండెకు కూడా మంచిదే..!



కాయెన్ పెప్పర్స్.. ఇది ఓ రకమైన ఘాటైన మిర్చీ. దీన్ని వంటకాలకు మంచి రుచిని, ఘూటును అందించడానికి వాడుతుంటారు. ఫ్రెంచ్ గయానాలోని కయెన్ నగరం పేరు మీద దీనికి పేరు పెట్టారు. ఈ రకం మిర్చీ పొడవుగా, పండిన తర్వాత మంచి ఎరుపు రంగులో, సన్నాగ ఉంటుంది. ఇవి ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. ఈ మిర్చీలో క్యాప్సైసిన్ అనే సమ్మేళనం ఉంటుంది.



పెయిన్ కిల్లర్‌లా పనిచేస్తుంది.. కాయెన్ మిర్చీలో.. క్యాప్సైసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది కొన్ని నరాల సంకేతాలను నిరోధించి.. నొప్పి సంచలనాలను తగ్గిస్తుందని తేలింది. ఇది తీసుకున్నప్పుడు.. క్యాప్సైసిన్ శరీరంలో నొప్పి గ్రాహకాలను బంధిస్తుంది. తద్వారా నొప్పిని త్వరగా తగ్గిస్తుంది.

జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. కాయెన్ మిర్చీ.. లాలాజలం, ఎంజైమ్‌లు, గ్యాస్ట్రిక్ జ్యూస్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. ఈ మిర్చీ.. జీర్ణక్రియకు సహాయపడుతుంది. వీటిలో చెడు బ్యాక్టీరియాతో పోరాడగల యాంటీమైక్రోబయల్ లక్షణాలు కూడా ఉంటాయి, తద్వారా జీర్ణ సమస్యలను నివారిస్తాయి.

బరువు తగ్గుతారు.. శరీర జీవక్రియను మెరుగుపరుస్తాయి, శరీరంలో కొవ్వును త్వరగా కరిగిస్తాయి. ఈ మిర్చీలోని క్యాప్సైసిన్ శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది, ఇది క్యాలరీలను త్వరగా కరిగిస్తుంది. మీ వెయిట్ లాస్ జర్నీకి సహాయపడుతుంది.



హృదయనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది.. కాయెన్ మిర్చీ రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడతాయి. తద్వారా గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. ఈ మీర్చీలోని పోషకాలు శరీరంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుంది.

రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది.. కాయెన్ మిర్చీలో.. విటమిన్ సి కంటెంట్ అధికంగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. జలుబు, ఫ్లూ, ఇతర శ్వాసకోశ సమస్యలు రాకుండా అడ్డుకుంటుంది.

అర్థరైటిస్ నొప్పిని తగ్గిస్తుంది.. కాయెన్ మిర్చీలోని నొప్పిని తగ్గించే గుణాలు.. కీళ్ల నొప్పులు, అర్థరైటిస్‌తో సంబంధం ఉన్న వాపు, నొప్పిని తగ్గించడానికి సహాయపడతాయి. నొప్పి సంకేతాలను ప్రసారం చేయడానికి బాధ్యత వహించే న్యూరోట్రాన్స్మిటర్ పదార్థాన్ని తగ్గించడానికి

క్యాన్సర్‌కు చెక్ పెడుతుంది.. కాయెన్ మిర్చీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కారక ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. ఊపిరితిత్తులు, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్‌లు వచ్చే ముప్పును తగ్గిస్తుంది.

బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గిస్తుంది.. కాయెన్ మిర్చీ.. బ్లడ్ షుగర్ లెవ్లస్ తగ్గించడానికి, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడానికి సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. డయాబెటిస్, ప్రీ డయాబెటిస్ ఉన్న వ్యక్తులు కాయెన్ మిర్చీ వారి డైట్‌లో తీసుకుంటే మేలు జరుగుతుంది. మిరియాల్లోని క్యాప్సైసిన్ కంటెంట్.. శ్లేష్మాన్ని తొలగిస్తుంది, సైనస్ డ్రైనేజీని ప్రోత్సహించి.. నాసికా రద్దీని క్లియర్ చేస్తుంది. సైనసిటిస్, అలెర్జీలు, జలుబు లక్షణాల నుంచి ఉపశమనం ఇవ్వడానికి ఈ మిర్చీ సహాయపడుతుంది.






# ఆరోగ్యంగా ఉండేందుకు మల్టీ విటమిన్స్..

మహిళలకి అనేక పనులు ఉంటాయి. దీంతో వారు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. అలా కాకుండా వారు ఆరోగ్యంగా ఉండేందుకు ట్యాబ్లెట్స్ హెల్ప్ చేస్తాయి. చిన్నతనం నుంచి వృద్ధాప్యం వరకూ మహిళలకి అనేక బాధ్యతలు ఉంటాయి.

డాక్టర్స్ ఏం చెబుతున్నారంటే..

స్త్రీల ఆరోగ్యం విషయంలో డైట్‌తో పాటు మల్టీవిటమిన్స్, సప్లిమెంట్స్ కీ రోల్ పోషిస్తాయి. ఏ వయసులోనైనా మహిళలైనా తగినంత పోషకాలు అందుతున్నాయో లేదో తెలుసుకోవాలి. డాక్టర్ రక్షిత భూతాలే(కన్సల్టెంట్ అబ్‌స్టెట్రిషియన్, గైనకాలజిస్ట్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, కనెక్ట్ అండ్ హీల్) ముప్పై ఏళ్ళలోపు మహిళలకు మల్టీ విటమిన్స్ ఎందుకు ముఖ్యమో చెబుతున్నారు.

ఐరన్.. స్త్రీ శరీరంలో ఐరన్ కీ రోల్ పోషిస్తుంది. శరీరంలోని ఎన్నో విధులకి ఐరన్ చాలా ముఖ్యం. ఈ పోషకం లేకపోతే ఎర్ర రక్తకణాల ఉత్పత్తి తగ్గుతుంది. రక్తహీనత ఎదురవుతుంది. లివర్, మాంసం, ఆకుకూరలు, మిగతా ఫుడ్స్‌లో ఐరన్ పుష్కలంగా ఉన్నప్పటికీ, కొన్నిసందర్భాల్లో అదనపు మొత్తంలో స్త్రీలకు సప్లిమెంట్స్ అవసరం కావొచ్చు. టీనేజ్ నుంచి ఐరన్ ఎక్కువగా ఉన్న ఫుడ్స్ తీసుకోవడం చాలా ముఖ్యం. ఐరన్ లోపం వల్ల చాలా మంది మహిళల్లో రక్తహీనత, అలసటగా ఉంటుంది.

కాల్షియం.. ఎముకలు, దంతాలను ఆరోగ్యంగా ఉంచడంలో కాల్షియం కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఎముకల ఆరోగ్యానికి కాల్షియం చాలా ముఖ్యం. నిజానికీ రోజుకి 2 గ్లాసుల పాలు అవసరం. కానీ, బిజీ షెడ్యూల్, లైఫ్‌స్టైల్ కారణంగా పాలు తీసుకోకపోవడం, కాల్షియం అందకపోవడం జరుగుతుంది. విటమిన్ డి3 కాల్షియం శోషణలో హెల్ప్ చేస్తుంది.

విటమిన్ డి3.. తగినంత విటమిన్ డి 3 పొందని వారికి క్యాప్సూల్ రూపంలో దీనిని తీసుకోవచ్చు. విటమిన్ డి 3 ఇమ్యూనిటీ, ఎముకల ఆరోగ్యానికి హెల్ప్ చేస్తుంది. కండరాల బలం, ఆరోగ్యాన్ని కాపాడడంలో హెల్ప్ చేస్తుంది. ఇది కాల్షియం శోషణలో కూడా హెల్ప్ చేస్తుంది. మనకి సూర్యరశ్మి ఎక్కువగా ఉన్నప్పటికీ తగినంత విటమిన్ డి అందదు. ఆహారంలో విటమిన్ డి తీసుకోవడం కూడా తక్కువే. రోజుకి డి3 క్యాప్సూల్ తీసుకుంటే ఈ పోషకం కూడా అందుతుంది.

ఫిష్ ఆయిల్.. ఒమేగా 3.. గుండె, మెదడు, కంటి, నాడీ వ్యవస్థ, చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఫిష్ ఆయిల్ సప్లిమెంటేషన్ కోసం ట్రైయాసిల్‌గ్లిసరాల్, ట్రయాసిల్ గ్లిజరైడ్ రూపంలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉండే ఫిష్ ఆయిల్ సప్లిమెంట్స్ తీసుకోవడం మంచిది. ప్రతిరోజూ వీటిలో ఏదో ఒకటి తీసుకుంటే మంచిది. సముద్రపు చేపలని తినలేని వారు వారానికి కనీసం రెండు, మూడు సార్లు ఈ సప్లిమెంట్స్ తీసుకుంటే మంచిది.

ఫోలేట్.. కొత్త కణాలు, కణజాల నిర్మాణానికి నీటిలో కరిగి బి విటమిన్స్ చాలా ముఖ్యం. ఇది హెల్దీ రక్త కణాల ఉత్పత్తి, మెదడు పనితీరుకి మద్దతు ఇస్తుంది. ఇది పిండంలో న్యూరల్ ట్యూబ్ అసాధారణతలను నివారించడంలో హెల్ప్ చేస్తుంది. ఇది చాలా ముఖ్యమైన ప్రినేటల్ సప్లిమెంట్స్‌లో ఒకటి. మహిళలు రోజుకి 400 మైక్రోగ్రాముల ఫోలేట్ తీసుకోవాలి. గర్భిణీలకు చాలా మంచిది. యాంటీ ఆక్సిడెంట్ ఎంజైమ్. ఇది జీవక్రియ పనుల్లో చురుగ్గా ఉండే అవయవాల్లో ముఖ్యంగా గుండెలో ఉంటుంది. గుండె, రక్త నాళాల ఆరోగ్యాన్ని కాపాడి హృదయనాళ వ్యవస్థకి హెల్ప్ చేస్తుంది. ఆరోగ్యకరమైన రక్త కొవ్వులు ప్రధాన పాత్ర పోషిస్తాయి. 10 స్థాయిలు సహజంగా వయసు కారణం తగ్గుతాయి.

# స్టిక్కర్స్ ఈజీగా తీయాలంటే..

గాజు సీసాలు, స్టీల్ గిన్నెలు, ప్లాస్టిక్ బాటిల్స్‌పై స్టిక్కర్లు, లేబుల్‌లు, కాస్ట్ ట్యాగ్‌లు తొలగించడం చాలా కష్టం. కొందరు గోర్లతో, కత్తులతో.. స్టిక్కర్స్ తీయడానికి ప్రయత్నిస్తుంటారు. కానీ, అవి సగం డబ్బా, ప్లేట్స్ పైనే మిగిలిపోతాయి. దాని జిగురు, మిగిలిన స్టిక్కర్ బాటిల్‌పైనే ఉండి చూడటానికి బాగుండదు. ఆ బాటిల్స్, గిన్నెలు ముట్టుకుంటే చేతికి అంటుకుంటాయి కూడా. ఇవి మీ కిచెన్ లుక్‌ను కూడా పాడు చేస్తాయి. మీరు గాజు సీసాలు, స్టీల్ గిన్నెలు, ప్లాస్టిక్ బాటిల్స్‌పై ఉన్న లేబుల్స్ సులభంగా తొలగించాలంటే.. కొన్ని టిప్స్ సహాయపడతాయి. అవేంటో చూసేయండి.




పిల్లలకి వారి హద్దులు గురించి ఇలా చెప్పండి

సబ్బు నీరు.. గాజు సీసాలు, స్టీల్ గిన్నెలు, ప్లాస్టిక్ బాటిల్స్‌పై లేబుల్స్ తీయడానికి సోప్ వాటర్ బాగా పనిచేస్తాయి. స్టిక్కర్స్ తీయడానికి.. ఒక బకెట్‌లో వేడి నీళ్ల పోసి, దానిలో కొన్ని చుక్కల లిక్విడ్ సేప్ వేసి స్టిక్కర్స్ ఉన్న బాటిల్స్, ప్లేట్లు నానబెట్టండి. ఆ తర్వాత స్టిక్కర్స్ శుభ్రం చేస్తే.. సులభంగా వచ్చేస్తాయి. ఇంకొక మార్గం కూడా ఉంది. మీరు సోప్ వాటర్‌ను డైరెక్ట్‌గా దానిపై పోసి కొంచెం సేపు ఉంచండి. ఇది జిగురును కరిగించి.. స్టిక్కర్ ఊడి వస్తుంది.




బేకింగ్ సోడా, ఆయిల్.. బేకింగ్ సోడా శక్తివంతమైన క్లీనింగ్ ఏజెంట్. ఇది జిడ్డు, ధూళిని వదిలించడానికి ప్రభావవంతంగా పనిచేస్తుంది. బేకింగ్ సోడా, నూనెను సమాన మొత్తంలో కలపి..





లేబుల్‌పై అప్లై చేయండి. దీన్ని కొంచెం సేపు వదిలేసి.. స్క్రబ్ చేయండి. ఆ తర్వాత నీళ్లతో శుభ్రం చేయండి. ఇలా చేస్తే స్టిక్కర్ ఈజీగా ఊడి వస్తుంది. మీ హెయిర్ డ్రైయర్‌ను ఉపయోగించి కూడా గాజు సీసాలు, స్టీల్ గిన్నెలపై ఉన్న స్టిక్కర్స్, లేబుల్స్ తొలగించవచ్చు. హెయిర్ డ్రైయర్‌ను హై హీట్‌లో పెట్టి.. స్టిక్కర్ ఉన్నచోట కొంచెం సేపు పట్టుకోండి. ఈ వేడి కారణంగా.. లేబుల్‌కు ఉన్న జిగురు కరుగుతుంది. ఆ తర్వాత ఆ స్టిక్కర్‌ను తీస్తే సులభంగా వచ్చేస్తుంది. ఒకవేళ అది బయటకు రాకపోతే, లేబుల్‌ను కొన్ని సెకన్ల పాటు వేడి చేసి, ఆపై మళ్లీ ప్రయత్నించండి.

వైట్ వెనిగర్.. వైట్ వెనిగర్ అద్భుతమైన క్లీనింగ్ ఇంగ్రిడియంట్. ఒక బక్కెట్‌లో వేడి నీళ్లు పోసి దానిలో అరకప్పు వైట్ వెనిగర్ వేయండి. దానిలో స్టిక్కర్ తీయాల్సిన గాజు సీసాలు, స్టీల్ గిన్నెలు, ప్లాస్టిక్ బాటిల్స్ వేసి 30 నిమిషాల పాటు నానబెట్టండి. వైట్ వెనిగర్‌లోని ఎసిడిక్ గుణాలు.. స్టిక్కర్ సులభంగా ఊడేలా చేస్తాయి. మీ గిన్నెలు, ప్లేట్లకు మంచి మెరుపు కూడా వస్తుంది.

నెయిల్ పాలిష్ రిమూవర్‌తో.. నెయిల్ పాలిష్ రిమూవర్ వాడి కూడా మీరు డబ్బాలు, ప్లేట్లకు ఉన్న స్టిక్కర్స్ రిమూవ్ చేయవచ్చు. మీకు వీలైనంత వరకు లేబల్‌ను తొలగించండి. పూర్తయిన తర్వాత, కిచెన్ స్పాంజ్‌పై కొంత నెయిల్ పాలిష్ రిమూవర్ పోసి.. సున్నితంగా స్క్రబ్ చేయండి. దీన్ని గాజు, స్టీల్ పాత్రలకు మాత్రమే వాడండి. స్టీల్ గిన్నెలు, ప్లేట్లకు ఉన్న స్టిక్కర్లు సులభంగా తీయాలంటే.. గ్యాస్ మంటను సిమ్‌లో పెట్టి వాటిని వేడి చేయండి. దీంతో జిగురు వదులు అవుతుంది. ఆ తర్వాత మంచి ఆర్పి.. స్టిక్కర్ రిమూవ్ చేయండి. ఇలా చేస్తే.. స్కిక్కర్ సులభంగా ఊడుతుంది.



## అమెరికా, దక్షిణ కొరియాలకు కిమ్ వార్నింగ్

దాదాపు రెండేళ్లుగా రష్యా- ఉక్రెయిన్ దేశాల మధ్య భీకర యుద్ధం జరుగుతుంది. ఇంకో వైపు, గతేడాది అక్టోబరు నుంచి హమాస్ మిలిటెంట్‌లు-ఇజ్రాయెల్ సేనల మధ్య కూడా భీకర పోరాటం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలోనే ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ కూడా యుద్ధంపై ప్రకటన చేసినట్లుగా ప్రచారం జరుగుతుంది. దీంతో మూడో ప్రపంచ యుద్ధం అనివార్యంగా కనిపిస్తోంది. ఇప్పటికే ప్రపంచం తీవ్ర సంక్షోభంతో కొట్టిమిట్టాడుతుండగా.. యుద్ధాల వల్ల మరింత దిగజారిపోతోంది. దక్షిణ కొరియా, దాని మిత్రదేశం అమెరికాతో యుద్ధానికి సిద్ధంగా ఉండాలని సైన్యానికి ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ పిలుపునిచ్చారు. ఇకపై పొరుగు దేశంతో ఎటువంటి సయోధ్య, పునరేకీకరణ ప్రయత్నాలు ఉండబోవని ఉద్ఘాటించారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత దారుణంగా పతనమయ్యాయని, శత్రుదేశాల మాదిరిగా మారాయని కిమ్ వ్యాఖ్యానించినట్టు ఉత్తర కొరియా అధికారిక మీడియా కేసీఎన్‌ఏ వెల్లడించింది. ముఖ్యంగా అమెరికా రూపంలో వచ్చే ముప్పును పసిగట్టి ఉండాలని సైన్యాలకు ఆయన సూచించారు. ఒకవేళ యుద్ధానికి దిగితే వాటిని నాశనం చేయడానికి సిద్ధం కావాలని అన్నారు. కొత్త ఏడాదిని పురస్కరించుకుని సైనిక కమాండర్లతో నిర్వహించిన సమావేశంలో కిమ్ జోంగ్ ఉన్ మాట్లాడుతూ.. 'వాస్తవాన్ని గుర్తించి దక్షిణ కొరియాతో మన సంబంధాలపై స్పష్టతనివ్వాల్సిన సమయం వచ్చింది. ఒక వేళ అమెరికా, ద.కొరియాలు యుద్ధానికి ప్రయత్నిస్తే.. మన దగ్గర ఉన్న అణ్వాయుధాలను కూడా వినియోగానికి వెనుకాడబోం. మనల్ని ప్రధాన శత్రువుగా ప్రకటించి.. మా ప్రభుత్వాన్ని కూల్చేందుకు అవకాశం కోసం చూస్తున్న వారితో ఎటువంటి సంబంధాలు కొనసాగించం' అని స్పష్టం చేశారు. 2024 విధాన ఎజెండాను నిర్ణయించడానికి నిర్వహించిన ఈ సమావేశంలో ఉత్తర కొరియా అధినేత.. అమెరికా వివిధ మార్గాల్లో ముప్పును కలిగిస్తోందరని ఆరోపించారు. సాయుధ పోరాటాన్ని ప్రస్తావిస్తూ.. అనుకోని సంఘటన సంభవించినప్పుడు అణు బలగాలతో సహా అన్ని భౌతిక మార్గాలను సమీకరించే దక్షిణ కొరియా మొత్తం భూభాగాన్ని అణచివేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు, దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ సోమవారం మాట్లాడుతూ.. ప్యాంగ్‌యాంగ్ కవ్వింపులను కట్టడి చేయడానికి 2024 మొదటి అర్ధభాగంలో అమెరికాతో కలిసి ఉమ్మడి నిరోధక వ్యవస్థను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఇది ఏదైనా ఉత్తర కొరియా అణు, క్షిపణి ముప్పును ప్రాథమికంగా అడ్డుకుంటుందని యూన్ తన నూతన సంవత్సర దినోత్సవ ప్రసంగంలో అన్నారు. కాగా, 1953లో సైనిక ఘర్షణ తర్వాత కొరియా ద్వీపకల్పం ఉత్తర, దక్షిణ కొరియాలుగా విడిపోయింది. కానీ, అప్పట్లో యుద్ధ విరమణ ప్రకటన చేయలేదు. దీంతో సాంకేతికంగా రెండు దేశాల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇరు దేశాలు ఎప్పటికైనా విలీనం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నా.. అది నెరవేరడం అసాధ్యంగా మారింది. కిమ్ అధికారం చేపట్టాక.. ఇవి పతాక స్థాయికి చేరాయి. కిమ్ తాజా ప్రకటనతో పునరేకీకరణ అసాధ్యమని తేలిపోయింది. భవిష్యత్తులో దక్షిణ కొరియా శాంతి ప్రతిపాదనలు చేసినా.. ప్యాంగ్‌యాంగ్ వాటిని తిరస్కరించడం ఖాయం. ఇది ఆసియాలో ఘర్షణలకు దారితీసే ప్రమాదం ఉంది. గత వారం కిమ్ జోంగ్ ఉన్ దేశంలోని ఆయుధ తయారీదారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అమెరికాతో ఎలాంటి ఘర్షణ తలెత్తినా.. తట్టుకొనేలా ఆయుధ తయారీని వేగవంతం చేయాలని సూచించినట్టు కేసీఎన్‌ఏ వెల్లడించింది. అమెరికా కారణంగా కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలు పెరిగిపోయాయని ఆరోపించింది. 2023లో ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. దేశ హోదాను రాజ్యాంగంలో అణుశక్తిగా పొందుపరిచింది. అత్యంత అధునాతన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించింది. అంతకు ముందు 2022లో తనను తాను తిరుగులేని అణుశక్తిగా ప్రకటించుకుంది. తన అణ్వాయుధ కార్యక్రమాన్ని ఎప్పటికీ వదులుకోదని పదేపదే నొక్కిచెప్పిన కిమ్.. పాలనలో తన మనుగడకు అవసరమైనదిగా స్పష్టం చేశారు.



## సునామీ హెచ్చరికలు జారీ

మహా సముద్రంలోని భూకంపాల జోన్‌లో ఉన్న ఇండోనేషియాలో ఆదివారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. ఇది రిక్టర్ స్కేల్‌పై 6.1 తీవ్రతగా నమోదయ్యింది. అయితే, దీనికంటే అతి శక్తివంతమైన భూకంపం జపాన్‌లో చోటుచేసుకుంది. 24 గంటల వ్యవధిలో సంభవించిన ఈ భూకంపం వల్ల జపాన్‌కు సునామీ ముప్పు ఉన్నట్టు నిపుణులు హెచ్చరికలు చేశారు. ముఖ్యమంగా పశ్చిమ తీరంలోని నగరాలకు ప్రమాదం పొంచి ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జపాన్‌లో కొత్త ఏడాది మొదటి రోజున భారీ భూకంపం సంభవించింది. ఉత్తర మధ్య జపాన్‌లో రిక్టర్ స్కేల్2పై సోమవారం 7.6 తీవ్రతతో భూకంపం చోటుచేసుకున్నట్టు ఆ దేశ అధికారిక మీడియా ఎన్‌హెచ్‌కే వెల్లడించింది. భూకంపంతో పశ్చిమ తీరానికి జపాన్ వాతావరణ విభాగం సునామీ హెచ్చరికలు జారీచేసింది. జపాన్ వాతావరణ సంస్థ పశ్చిమ తీర ప్రాంతాలైన ఇషికావా, నీగాటా, టొయామా ప్రిఫెక్చర్లకు సునామీ ముప్పు ఉందని హెచ్చరించింది. ఇషికావా ప్రిఫెక్చర్‌లోని నోటోలో సముద్రపు అలలు 5 మీటర్ల ఎత్తుకు చేరుకుంటాయని వాతావరణ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇషికావా ప్రిఫెక్చర్‌లోని వాజిమా నగరం తీరంపై సునామీ ప్రభావం ఇప్పటికే మొదలైందని, అలలు ఒక మీటరుకు పైగా ఎగిసిపడుతున్నాయని ఎన్‌హెచ్‌కే నివేదించింది. భూకంపం తర్వాత హొకురికు అణు విద్యుత్ కేంద్రంలో భద్రత, సమగ్రతను నిర్ధారించడానికి అధికారులు తనిఖీలను నిర్వహిస్తోంది. కాగా, 2011 మార్చిలో సంభవించిన భూకంపం కారణంగా పుకిషిమా దైచీలోని అణు విద్యుత్ కేంద్రంలో ప్రమాదం సంభవించింది. రియాక్టర్లు వేడెక్కి అణుధార్మికత ప్రమాదకర స్థాయికి చేరడంతో ప్లాంట్‌ను అతికష్టంతో మూసివేయాల్సి వచ్చింది. కాగా, తాజా భూకంప వల్ల జరిగిన ప్రాణ, ఆస్తి నష్టం గురించి ఇంకా ఎటువంటి నివేదికలు అందలేదు. భూకంప కేంద్రం సహా మిగతా వివరాలపై అధికారులు ఎటువంటి ప్రకటన చేయలేదు. మరోవైపు, ఇండోనేషియాలో భూకంపం సంభవించిన 24 గంటల్లోనే ఈ భూకంపం చోటుచేసుకుంది. ఆదివారం ఇండోనేషియా పపువా ప్రావిన్సుల రాజధాని జయపురాలోని ఉప జిల్లా అబేపురాకు ఈశాన్యంగా 162 కిలోమీటర్ల దూరంలో రిక్టర్ స్కేలుపై 6.5 తీవ్రతతో భూకంపం సంభవించినట్టు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. భూకంప కేంద్రరో 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్టు గుర్తించారు. ఈ భూకంపం వల్ల ఎలాంటి సునామీ ప్రమాదం లేదని ఇండోనేషియాలోని వాతావరణ కేంద్రం జియోఫిజికల్ ఏజెన్సీ తెలిపింది. కానీ, భూకంపం భూమిలో కేంద్రీకృతమై ఉన్నందున మరోసారి భూకంపం సంభవించే అవకాశం ఉందని జియోఫిజికల్ ఏజెన్సీ హెచ్చరికలు చేసింది. హెచ్చరించినట్టుగానే మర్నాడు జపాన్‌లో భూకంపం సంభవించింది. ఈ భూకంప సంఘటన మార్చి 11, 2011న ఈశాన్య జపాన్‌ను తాకిన వినాశకరమైన భూకంపం.. సునామీని గుర్తుచేస్తుంది. ఫుకుషిమాలో విస్తృతమైన విధ్వంసం, అణు విధ్వంసానికి దారితీసింది. ఆ విపత్తు చేదు జ్ఞాపకం ఇప్పటికీ చాలా మంది కళ్లముందు మెదలాడుతోంది. తక్షణ ప్రతిస్పందన ఆవశ్యకతను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తుంది. ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే.. నివాసితులు అధికారిక మార్గాల ద్వారా సమాచారం ఇవ్వాలని, అధికారులు జారీ చేసిన ఏవైనా భద్రతా సూచనలకు కట్టుబడి ఉండాలని సూచించారు

## హౌతీ రెబల్స్‌కు ఎదురుదెబ్బ..



గాజాపై ఇజ్రాయేల్ సైన్యం దాడులను కొనసాగిస్తుండటంతో హమాస్‌కు మద్దతుగా యెమెన్‌కు చెందిన హౌతీ రెబల్స్.. ఇరాన్ సరిహద్దులు, ఎర్ర సముద్రంలో రెచ్చిపోతున్నారు. ఇజ్రాయేల్‌కు చెందిన నౌకలు, ఆ దేశానికి మద్దతుగా నిలిచిన వారి ఓడలను టార్గెట్ చేస్తున్నారు. తాజాగా, రెండు రోజుల కిందట డెన్మార్ నౌకపై క్షిపణి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నౌకకు ఎటువంటి నష్టం జరగలేదు. కానీ, మళ్లీ ఆదివారం తెల్లవారుజామున నౌక హైజాక్‌కు ప్రయత్నించి విఫలమైనట్టు అధికారులు తెలిపారు.
గత కొద్ది రోజులుగా ఎర్రసముద్రంలో రవాణా నౌకలపై దాడులకు పాల్పడుతోన్న హౌతీ రెబల్స్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా నౌకాదళం జరిపిన హెలికాప్టర్ల దాడిలో 10 మంది హౌతీలు హతమయ్యారు. డెన్మార్క్ షిప్పింగ్ కార్పొరేషన్ మెర్స్ హంగ్‌జౌ వాణిజ్య నౌకను ఆదివారం హౌతీ రెబల్స్ హైజాక్ చేయడానికి ప్రయత్నించి, లో నాలుగు బోట్లలో దానికి సమీపంగా చేరుకున్నారు. ఈ క్రమంలో నౌక సిబ్బంది పంపిన సందేశాలతో అప్రమత్తమైన అమెరికా నేవీ.. హెలికాప్టర్లను రంగంలోకి దింపింది. బోట్లపై కాల్పులు జరిపి మూడింటిని ముంచేశారు. నాలుగోది అక్కడ నుంచి తప్పించుకొని వెళ్లిపోయింది.
స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుజామున 3.30 గంటలకు జరిగిన ఈ ఘటనలో 10 మంది హౌతీలు హతమయ్యారు. కాగా, ఈ సంఘటన తర్వాత ఓ ప్రకటన విడుదల చేసిన మెర్స్ సంస్థ.. ఎర్ర సముద్రంలో 48 గంటల పాటు తమ కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇక, శనివారం కూడా మెర్స్ రవాణా నౌకపై హౌతీలు క్షిపణులను ప్రయో గించారని.. వాటిని తాము తిప్పికొట్టామని, మళ్లీ ఆదివారం చిన్న బోట్లతో దాడికి ప్రయత్నించారని అమెరికా వెల్లడించింది. కాగా, ఈ ఘటనపై హౌతీ రెబల్స్ గ్రూప్ తీవ్రంగా స్పందించింది. ఎర్రసముద్రంలో అమెరికా సహా ఏ దేశం జోక్యం చేసుకున్నా పరిణామాలు దారుణంగా ఉంటాయని హెచ్చరించింది. నౌక సిబ్బంది హెచ్చరికలను పట్టించుకోకపోవడంతో తమ బృందం దాడికి పాల్పడిందని హౌతీల ప్రతినిధి తెలిపారు. తమ పడవలపై అమెరికా దళాలు ఎర్ర సముద్రంలో దాడి చేయడంతో 10 మంది చనిపోయారని ఆయన చెప్పారు. మరోవైపు, గాజాపై ఇజ్రాయేల్ దాడుల పరంపర కొనసాగుతుంది. గడిచిన 24 గంటల్లో 100 మంది మృతి చెందారని, 286 మంది గాయాలయ్యాయని గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. గాజాపై తాము చేస్తున్న యుద్ధం ఇప్పట్లో ఆగదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పష్టం చేశారు. గతేడాది అక్టోబరు 7న హమాస్ జరిపిన మారణహోమానికి ప్రతీకారంగా ఇజ్రాయేల్ దాదాపు 3 నెలల నుంచి భీకర దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో సుమారు 22 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. హమాస్‌కు మద్దతుగా యెమెన్‌కు చెందిన హౌతీ రెబల్స్.. గత నవంబరు నుంచి ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడ్డుతున్నారు. దీంతో ప్రధాన షిప్పింగ్ కంపెనీలను సూయజ్ కెనాల్ ద్వారా కాకుండా ఆఫ్రికా కేప్ ఆఫ్ గుడ్ హోప్ చుట్టూ సుదీర్ఘమైన, ఖరీదైన మార్గాన్ని ఎంచుకుంటున్నాయి. ఎర్ర సముద్రం సూయజ్ కెనాల్‌ను ఉపయోగించే నౌకలకు ప్రవేశ స్థానం. ఇది ప్రపంచ వాణిజ్యంలో 12%ని నిర్వహిస్తుంది. ఆసియా, ఐరోపా మధ్య వస్తువుల తరలింపుకు ముఖ్యమైనది.

## మ్యూచువల్ ఫండ్స్‌పై లోన్లు.. వడ్డీ రేట్లు, ఈఎంఐ ఎంత?



సాధారణంగా మనకు అత్యవసరంగా డబ్బులు కావాలంటే బ్యాంకుల్లో లోన్ల కోసం చూస్తుంటాం. లేదా షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ వంటి యూనిట్స్ విక్రయిస్తుంటాం. అయితే ఇలాంటి ఇబ్బంది లేకుండా.. షేర్లు లేదా మ్యూచువల్ ఫండ్స్‌పైనా లోన్లు తీసుకోవచ్చు. ఇక్కడ కూడా బ్యాంకుల్లో వడ్డీ రేట్లు వేర్వేరుగా ఉంటాయి. టాప్ బ్యాంకుల్లో వీటి గురించి చూద్దాం. మనకు ఎప్పుడైనా కాస్త పెద్ద మొత్తంలో డబ్బు అవసరం పడితే.. ఫ్రెండ్స్ లేదా బంధువుల్నో అడుగుతుంటాం. అక్కడా దొరక్కపోతే చాలా మంది బ్యాంక్ లోన్ల కోసం చూస్తాం. అయితే బ్యాంకుల్లో కొన్ని సార్లు లభించకపోతే.. అప్పుడు మన దగ్గర ఉన్న షేర్లు లేదా మ్యూచువల్ ఫండ్స్ యూనిట్స్ విక్రయించడం చూస్తుంటాం. అయితే ఇక్కడ వీటిని అమ్మకుండానే డబ్బులు పొందొచ్చు తెలుసా. షేర్లు లేదా మ్యూచువల్ ఫండ్స్‌పైనా లోన్లు పొందే వెసులుబాటు ఉంది. వీటిని అమ్మకుండానే లోన్లు పొందొచ్చు. ఇంకా ఇది ఓవర్ డ్రాఫ్ట్‌లానే పనిచేస్తుందని చెప్పొచ్చు. మీకు వచ్చిన డబ్బులపై మాత్రమే వడ్డీ పడుతుంది. అయితే ఇలా అన్ని బ్యాంకులు లోన్లు ఆఫర్ చేయవు. కంప్యూటర్ ఏజ్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రిజిస్టర్ అయిన బ్యాంకుల్లోనే ఇలా రుణాలు పొందొచ్చు. ఇప్పుడు మనం దేశంలోని టాప్ బ్యాంకుల్లో ఇలా మ్యూచువల్ ఫండ్స్‌పై లోన్ తీసుకుంటే.. రూ. 10 లక్షలపై మూడేళ్ల వ్యవధికి వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయి.. ఈఎంఐ ఎంత పడుతుందనేది తెలుసుకుందాం.

ఇక్కడ స్టాక్స్ లేదా మ్యూచువల్ ఫండ్స్ తాకట్టుపెట్టి లోన్లు పొందడం అన్నమాట. దీనినే షేర్లు లేదా సెక్యూరిటీస్‌పై రుణం అని పిలుస్తారు. ఇలా ఐసీఐసీఐ బ్యాంకులో 3 సంవత్సరాల వ్యవధికి రూ. 10 లక్షల లోన్ తీసుకుంటే వడ్డీ రేటు 11.50 శాతంగా ఉంది. నెలకు ఈఎంఐ రూ. 32,976 పడుతుంది.యాక్సిస్ బ్యాంకులో చూస్తే వడ్డీ రేటు 11.49 శాతంగా ఉంది. మూడేళ్ల వ్యవధికి రూ. 10 లక్షల లోన్ తీసుకుంటే ఇక్కడ ఈఎంఐ రూ. 32,971 గా ఉంది. కోటక్ మహీంద్రా బ్యాంకులో వడ్డీ రేట్లు 8.50 శాతం నుంచి ప్రారంభం అవుతున్నాయి. ఇక్కడ రూ. 10 లక్షల లోన్‌పై మూడేళ్లకు చూస్తే ఈఎంఐ రూ. 31,568 పడుతుంది.బ్యాంక్ ఆఫ్ బరోడాలో వడ్డీ రేట్లు 9.90 శాతం నుంచి మొదలవుతున్నాయి. ఇక్కడ 3 సంవత్సరాలకు చూస్తే.. రూ. 10 లక్షలపై ఈఎంఐ రూ. 32,220 గా ఉంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వడ్డీ రేట్లు 10.05 శాతం నుంచి ప్రారంభం అవుతున్నాయి. ఈఎంఐ రూ. 32,291 గా ఉంది. అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో వడ్డీ రేట్లు 10.08 శాతంగా ఉన్నాయి. ఇక్కడ ఈఎంఐ రూ. 33,305 గా ఉంది. ఇక నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల విషయానికి వస్తే.. టాటా క్యాపిటల్, ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వడ్డీ రేట్లు 8 నుంచి 10 శాతం నుంచి ప్రారంభమవుతున్నాయి. వీటిల్లో ఈఎంఐ వరుసగా రూ. 31336, రూ. 31800, రూ. 32267 చొప్పున పడుతున్నాయి.




## అదరగొట్టిన రూ.7 షేరు.. 1400 శాతం లాభం..

టెక్స్‌టైల్ రంగానికి చెందిన ఓ పెన్నీ స్టాక్ అదరగొట్టింది. తమ ఇన్వెస్టర్లకు మూడేళ్లలోనే ఏకంగా 1400 శాతం లాభాలు అందించింది. ఇప్పుడు ఒక షేరు ఉన్న వారికి మరో షేరు ఉచితంగా అందించాలని నిర్ణయించింది. ఆ కంపెనీ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకోండి మరి.. స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన ఇంటిగ్రా ఎస్సెన్షియా లిమిటెడ్ కంపెనీ స్టాక్ అదరగొడుతోంది. తాజాగా తమ షేర్ హోల్డర్లకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. నవంబర్ 27న జరిగిన కంపెనీ బోర్డు డైరెక్టర్ల సమావేశంలోబోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలిపింది. ఒక ఈక్విటీ షేర్ ను కలిగి ఉన్న వారికి అదనంగా మరొక షేరు బోనస్ గా ఇవ్వనుంది. ఈ బోనస్ షేర్ జారీకి సంబంధించిన రికార్డు తేదీని జనవరి 11, 2024 గా కంపెనీ ప్రకటించింది. మరోవైపు ఈ షేర్ గత మూడేళ్ళలో ఏకంగా 1400 శాతం పెరిగింది. మల్టీ బ్యాగర్ రిటర్న్స్ అందించింది.
కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. తమ వాటాదారులకు 1:1 నిష్పత్తిలో బోనస్ షేర్లు జారీ చేయడానికి బోర్డు సిఫార్స్ చేసింది. అంటే రికార్డు తేదీ నాటికి రూ. 5 ముఖ విలువ కలిగిన ఒక ఈక్విటీ షేర్ తమ డీమ్యాట్ ఖాతాలో కలిగి ఉన్నవారికి అదనంగా రూ. 5 ఫేస్ వ్యాల్యూ కలిగిన మరో షేర్ బోనస్ గా లభిస్తుందని కంపెనీ పేర్కొంది. ఈ రికార్డు తేదీని జనవరి 11, 2024 గా వెల్లడించింది. అలాగే ఈ బోనస్ షేర్ల జారీకి సంబంధించి డిసెంబర్ 29, 2023 న వాటాదారుల ఆమోదం పొందిందని కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ లో తెలిపింది. కంపెనీ షేర్ అవుట్ లుక్ చూసుకుంటే.. ఈ రోజు జనవరి 1, 2024 రోజ ట్రేడింగ్ సెషన్ లో ఇంటిగ్రా ఎస్సెన్షియా లిమిటెడ్ షేరు సుమారు 4.29 శాతం లాభపడి రూ. 7.30 వద్ద ట్రేడింగ్ అవుతోంది.

## 5 శాతం వడ్డీకే రూ. 3 లక్షల వరకు లోన్.. రూ. 15 వేలు సాయం.. కేంద్ర ప్రభుత్వ స్కీమ్!

కుల, చేతి వృత్తులపై ఆధారపడి జీవించేవారు మన దేశంలో ఇప్పటికీ పెద్ద సంఖ్యలో ఉంటారు. అయితే క్రమంగా డిమాండ్ తగ్గుతుండటంతో ఇతర పనుల వైపునకు వెళుతున్నారు. ఈ క్రమంలోనే వీటిపై ఆధారపడి జీవించే వారికి అండగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం గతేడాది ఒక పథకం తీసుకొచ్చింది. దీని కింద తాకట్టు లేకుండా తక్కువ వడ్డీకే లోన్లు అందిస్తుంది. ఆర్థిక సాయం చేస్తోంది. పూర్తి వివరాలు చూద్దాం.

చేతి వృత్తిదారుల్ని ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు.. వారికి అండగా ఉండేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 2023, సెప్టెంబర్ 17న నెలలో ఒక స్కీమ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇదే ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన (పీఎం విశ్వకర్మ స్కీమ్). చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకే ఇది వర్తిస్తుంది. మొత్తం 18 రకాల చేతి వృత్తి దారుల్ని ఈ పథకానికి అర్హులుగా గుర్తించారు. దీంట్లో వడ్రంగులు, శిల్పకారులు, తాపీ పని చేసేవారు, వలలు, బోట్లు తయారీదారులు, పాదరక్షలు తయారు చేసేవారు, కమ్మరి, బుట్టలు అల్లేవారు, కలంకారీ, బొమ్మలు తయారు చేసేవారు, స్వర్ణకారులు, రజకులు, నాయీబ్రాహ్మణులు, దర్జీలు ఉన్నారు.



సర్టిఫికెట్ లేదా ఐడీ కార్డుల ఆధారంగా.. ఈ పథకం లబ్ధిదారుల్ని గుర్తిస్తారు. ఇక పథకంలో ఎంపికైన వారికి వారం రోజుల పాటు నిపుణులతో పలు హస్త కళారూపాల తయారీపై శిక్షణ అందిస్తారు. ఈ ట్రైనింగ్‌లో భాగంగా రోజుకు రూ. 500 స్టైఫెండ్ అందిస్తారు. కావాలనుకుంటే.. మరో వారం అంటే 15 రోజుల శిక్షణ కూడా తీసుకోవచ్చు.

లబ్ధిదారులకు మొదట రూ. 15 వేల సాయం అందిస్తారు. ఇది సదరు వృత్తికి సంబంధించి పనిముట్లు

> **సర్టిఫికెట్ లేదా ఐడీ కార్డుల ఆధారంగా.. ఈ పథకం లబ్ధిదారుల్ని గుర్తిస్తారు. ఇక పథకంలో ఎంపికైన వారికి వారం రోజుల పాటు నిపుణులతో పలు హస్త కళారూపాల తయారీపై శిక్షణ అందిస్తారు. ఈ ట్రైనింగ్‌లో భాగంగా రోజుకు రూ. 500 స్టైఫెండ్ అందిస్తారు. కావాలనుకుంటే.. మరో వారం అంటే 15 రోజుల శిక్షణ కూడా తీసుకోవచ్చు.**

కొనుగోలు చేసేందుకు. సాయం అందించడం లేదా అంత విలువైన పరికరాల్ని అందిస్తారు. దాదాపు 30 లక్షల కుటుంబాలకు ఈ స్కీమ్ ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం.. అంచనా వేసింది. తర్వాత బ్యాంకుల ద్వారా 5 శాతం వడ్డీతో లోన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటారు. అంటే మిగతా వడ్డీ బ్యాంకులకు కేంద్రం చెల్లిస్తుంది. ఇక్కడ మొదట రూ. లక్ష లోన్ వస్తుంది. 18 నెలల కాలంలో దీనికి చెల్లిస్తే.. మళ్లీ రెండో విడతలో రూ. 2 లక్షల రుణం పొందొచ్చు. ఈ లోన్ 30 నెలల కాలంలో చెల్లించాల్సి ఉంటుంది. కళాకారులు.. తమ నైపుణ్యాలు అప్‌గ్రేడ్ చేసుకోవడం సహా టూల్‌కిట్ ఇన్సెంటివ్, డిజిటల్ ట్రాన్సాక్షన్స్, మార్కెటింగ్‌ను ప్రోత్సహించేందుకు వీలుగా ఈ లోన్లు మంజూరు చేస్తారు.



లబ్ధిదారుల వయసు 18 సంవత్సరాల నిండి ఉండాలి. ఇంకా గత అయిదేళ్ల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి లోన్లు పొందకూడదు. ప్రభుత్వ కుటుంబాల ఉద్యోగులు కూడా అనర్హులు. కామన్ సర్వీస్ కేంద్రాలకు వెళ్లి కూడా ఈ పథకం కోసం అప్లై చేసుకోవచ్చు. ఇక క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారుల్ని ఎంపిక చేస్తారు. అన్ని వివరాల్ని పరిశీలించిన తర్వాత సర్టిఫికెట్ వస్తుంది.

# 'కన్నప్ప'లో ప్రభాస్ లుక్..






మంచు విష్ణు హీరోగా ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందుతున్న మూవీ 'కన్నప్ప'. ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో మంచు విష్ణు నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ఎంతో మంది ప్రముఖ నటీనటులు అతిథి పాత్రలో కనిపించబోతున్నారు. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్, మోహన్ బాబు, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్, అక్షయ్ కుమార్‌లు సినిమాలో గెస్ట్ రోల్స్‌లో కనిపించబోతున్నారు. ఇప్పటికే వీరికి సంబంధించిన పాత్రలను రివీల్ చేసి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ప్రతి పాత్ర కన్నప్ప సినిమాపై అంచనాలు పెంచాయి అనడంలో సందేహం లేదు. ఇప్పుడు అందరి దృష్టి కన్నప్పలో ప్రభాస్ లుక్‌పై ఉందనే విషయం తెల్సిందే.

ఆ మధ్య కన్నప్పలో ప్రభాస్ ఎలా కనిపించబోతున్నారనే లుక్ రివీల్ అయ్యింది. ఆ లీక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ కాకముందే చిత్ర యూనిట్ సభ్యులు వేగంగా స్పందించి డిలీట్ చేయించారు. ఆ ఫోటోలు చూసిన వారు సైతం కన్నప్ప నుంచి ప్రభాస్ లుక్ అధికారికంగా ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు కన్నప్ప టీం నుంచి ప్రభాస్ లుక్‌కి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చింది. సినిమా విడుదల వరకు ప్రభాస్ లుక్ కోసం వెయిట్ చేయాల్సి ఉంటుందని కొందరు భావించారు. కానీ అప్పటి వరకు వెయిట్ చేయించకుండానే సస్పెన్స్‌కి తెర దించుతూ ప్రభాస్ లుక్‌ని ఫిబ్రవరి 3న విడుదల చేయబోతున్నారు.

కన్నప్పలోని తన పాత్ర లుక్‌ను ఫిబ్రవరి 3న విడుదల చేయబోతున్నట్లు ఉన్న పోస్టర్‌ను ప్రభాస్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేశారు. దాంతో ఒక్కసారిగా కన్నప్ప గురించి సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. ప్రభాస్ కళ్ల వరకి చూపించి నుదుటిన విభూది పెట్టుకుని, త్రిశూలం పట్టుకుని ఉన్న పోస్టర్‌ను చూపించడం ద్వారా అంచనాలు మరింతగా పెంచారు. ప్రభాస్ ఈ సెమీ లుక్‌కి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆ కళ్లలో రౌద్రం చూస్తూ ఉంటే సినిమాలో ప్రభాస్ లుక్ మరో లెవల్‌లో ఉంటుందేమో అనిపిస్తుందని నెటిజన్స్, ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కన్నప్ప స్థాయిని పది రెట్లు పెంచే విధంగా ప్రభాస్ లుక్ ఉండటం ఖాయం అనిపిస్తుంది. 'కన్నప్ప' సినిమాని పనికట్టుకుని ట్రోల్ చేసే బ్యాచ్ నోళ్లు మూత పడేట్టుగానే ప్రభాస్ పోస్టర్ ఉంది.

ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ దాదాపుగా పూర్తి అయ్యింది. ఫిబ్రవరి లేదా మార్చి నెలలోనే సినిమా మొదటి కాపీ సిద్ధం కానుందని తెలుస్తోంది. సినిమాను విభిన్నంగా ప్రమోట్ చేయాలనే ఉద్దేశ్యంతో మంచు విష్ణు చాలా ముందు నుంచే ఇలా పోస్టర్స్‌ను ఒకొక్కటి చొప్పున విడుదల చేస్తూ వస్తున్నారు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా జ్యోతిర్లింగాలను దర్శించుకోబోతున్నట్లు మంచు విష్ణు ప్రకటించారు. చాలా కాలంగా మంచు విష్ణు ఈ సినిమాపై వర్క్ చేస్తున్నారు. ఈ సినిమా కథ రచనలో మంచు విష్ణు కీలకంగా ఉన్నారు. మంచు విష్ణు ఈ సినిమాపై చాలా ఆశలు పెట్టుకున్నారు. మరి ఫలితం ఎలా ఉంటుందో చూడాలి.

# మంచుకి చేదు అనుభవం..



మంచు లక్ష్మీ ఇండిగో ఎయిర్ లైన్స్ మీద వరుసగా ట్వీట్లు వేస్తూనే ఉంది. ఇండిగో సిబ్బంది ప్రవర్తించే తీరు, అక్కడి విధానాల మీద మండి పడింది. ఇదేం పద్ధతి? ఓ ఎయిర్ లైన్స్‌ను ఇలానే నడిపిస్తారా? కస్టమర్లతో ఇలానే ప్రవర్తిస్తారా? అంటూ ఫైర్ అయింది. ఇక ఇండిగో మీద ఇలా ఆగ్రహం వ్యక్తం చేయడం ఇదేమీ మొదటి సారి కాదు. ఇంతకు ముందు కూడా మంచు లక్ష్మీ ఇలానే ఇండిగో తీరు మీద అసహనం వ్యక్తం చేసింది.మంచు లక్ష్మీ ప్రస్తుతం సోషల్ మీడియాలో వరుసగా ట్వీట్ల మీద ట్వీట్లు వేస్తోంది. ఇండిగో ఎయిర్ లైన్స్ మీద మంచు లక్ష్మీ అసహనం వ్యక్తం చేసింది. మంచు లక్ష్మీకి ఇండిగో టీం నుంచి చేదు అనుభవం ఎదురైంది. లగేజ్ విషయంలో మరోసారి మంచు లక్ష్మీకి ఇబ్బంది తలెత్తింది. గతంలోనూ మంచు లక్ష్మీ ఇలా ఇండిగో మీద అగ్గి మీద గుగ్గిలం అయిన సంగతి తెలిసిందే. అసలు ఈ ఇండిగో సంస్థ ఈ మధ్య కాస్త నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నట్టుగా కనిపిస్తోంది.

చాలా మంది సెలెబ్రిటీలు ఇండిగో మీద వరుసగా కంప్లైంట్స్ ఇస్తూనే ఉన్నారు. ఇండిగో ఎయిర్ లైన్స్ సర్వీస్ గానీ, టీం బిహేవియర్ గానీ సరిగ్గా లేదని, దురుసుగా ప్రవర్తిస్తున్నారని, లగేజీ విషయంలోనూ బాధ్యతారాహిత్యంగా ఉంటున్నారని అంతా ఫిర్యాదులు చేస్తున్నారు.

తాజాగా మళ్లీ మంచు లక్ష్మీ ఇండిగో వ్యవహార శైలి మీద విరుచుకుపడింది. ఇదేం పద్ధతి, ఇదేం నిర్వహణ అంటూ తన అసహనాన్ని వ్యక్తం చేసింది.

నా బ్యాగుని నిర్దాక్షిణ్యంగా లాగి పక్కన పడేశారు.. కనీసం నా బ్యాగుని ఓపెన్ చేసుకుని చూసుకునే అవకాశం కూడా ఇవ్వడం లేదు.. నా బ్యాగులోని వస్తువులు పోతే..ఏమైనా అయితే మీరు రెస్పాన్సిబిలిటీ తీసుకుంటారా? అంటూ మంచు లక్ష్మీ ఆగ్రహం వ్యక్తం చేసింది. మరి ఇంత వరకు మంచు లక్ష్మీ ట్వీట్ల మీద ఇండిగో టీం స్పందించలేదు. ఇక మంచు లక్ష్మీ ట్వీట్‌కు జనాలు స్పందిస్తూ.. మాక్కూడా ఇలాంటి అనుభవాలే ఎదురయ్యాయ్.. ఈ మధ్య ఇండిగో వరెస్ట్‌గా మారిందని అంటున్నారు. సర్వీస్ సరిగ్గా లేదని, స్టాఫ్ కూడా చాలా రూడ్‌గా ప్రవర్తిస్తున్నారని చెప్పుకొచ్చారు. మొత్తానికి మంచు లక్ష్మీకి మాత్రం ఇలా ఇండిగో ఇంకెన్ని ఇబ్బందులు ఎదురవుతాయో చూడాలి. గతంలోనూ చాలా మంది హీరోయిన్లు కూడా ఈ ఇండిగో సర్వీస్‌ల మీద కంప్లైంట్స్ చేశారు. మంచు లక్ష్మీ తాజాగా తన ఫ్రెండ్స్‌తో కలిసి సందడి చేసింది. ఈ క్రమంలో తాప్సీ, మంచు లక్ష్మీ ఫోటోలు కూడా నెట్టింట్లో వైరల్ అయ్యాయి.

# మళ్లీ కంటిన్యూ అయితే...



తెలుగు రాష్ట్రాల్లో శ్రీరెడ్డి చాలా పాపులర్. ఆమె తెలుగు సినిమా ఇండస్ట్రీ వారి నుంచి మొదలుకుని రాజకీయాల్లో ఉన్న వారి వరకు తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేసి వివాదాస్పద బ్యూటీగా నిలిచింది. సినిమా ఇండస్ట్రీలోని కొందరిపై శ్రీరెడ్డి చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. మూవీ ఆర్టిస్ట్ అసోషియేషన్‌లో సభ్యత్వం కోసం ఆమె చేసిన పోరాటం అంతా ఇంతా కాదు. ఇండస్ట్రీలో ఆమెపై వచ్చిన వ్యతిరేకత గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దాంతో ఆమె తమిళనాడు షిఫ్ట్ అయింది. కొన్నాళ్లు యూట్యూబ్ ద్వారా కంటెంట్ ఇస్తూ వచ్చింది. జగన్ మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో వైకాపా పార్టీకి వీర విధేయురాలిగా పనిచేశారు.

వైసీపీ పార్టీ గెలుపు కోసం చాలానే కష్టపడింది శ్రీరెడ్డి. జగన్‌ని కానీ.. వైఎస్సీపీ ప్రభుత్వాన్ని కానీ ఎవరైనా ఏమైనా అంటే ఎవరు స్పందించినా స్పందించకపోయినా శ్రీరెడ్డి వాయిస్ అయితే గట్టిగా వినిపించింది.
అయితే శ్రీరెడ్డి.. వైసీపీ పార్టీ మాత్రం పెద్దగా పట్టించుకోలేదు. ఆమె సేవల్ని వినియోగించుకోకుండా దూరం పెట్టింది. కాగా శ్రీరెడ్డి మాత్రం పార్టీపై విధేయత చూపిస్తూనే ఉన్నారు. ఇక ఎప్పుడైతే కూటమి అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు సీఎం అయ్యారో అప్పటి నుంచి శ్రీరెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం మానేశారు.

ఈమధ్య కాలంలో రాజకీయాల గురించి, రాజకీయ నాయకుల గురించి పెద్దగా మాట్లాడుకుండా తనపని తాను చేసుకుంటున్న శ్రీరెడ్డి మరోసారి వార్తల్లో నిలిచింది. ఈసారి తన పేరుతో కొంత మంది ఫేక్ అకౌంట్స్‌ను క్రియేట్ చేసి, తన కంటెంట్‌ను పోస్ట్ చేస్తున్నారని అసహనం వ్యక్తం చేసింది. తనకు ఉన్నది ఒకే ఒక్క అకౌంట్ అని, దాన్ని మాత్రమే ఫాలో కావాలని, ఇతర అకౌంట్స్‌లో వచ్చిన కంటెంట్ గురించి పట్టించుకోవద్దని విజ్ఞప్తి చేసింది. అంతే కాకుండా తనపేరుతో అకౌంట్స్‌ను రన్ చేస్తున్న వారికి వార్నింగ్ ఇచ్చింది. మొదటి సారి కనుక స్వీట్‌గా చెబుతున్నాను అని, ఇదే కంటిన్యూ అయితే సీరియస్ యాక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

కాగా శ్రీరెడ్డి పేరుతో సోషల్ మీడియాలో చాలా అకౌంట్‌లు దర్శనం ఇస్తున్నాయి. ఆమె ఫోటోలు వీడియోలు ఉపయోగించి కొన్ని అశ్లీల పోస్ట్‌లు దర్శనం ఇస్తున్నాయి. అంతేకుండా మరికొంతమంది కావాలనే ఆమెపై నెగిటివిటీని పెంచడానికి ఆమె ఫోటోను, పేరును వినియోగించి సోషల్ మీడియాలో తప్పుడు పోస్ట్‌లు షేర్ చేస్తూ ఫేక్ అకౌంట్స్‌ను జనాల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. వీటికి అడ్డుకట్ట వేయడానికి శ్రీరెడ్డి స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. మరి ఆ ఫేక్ అకౌంట్‌లను క్లోజ్ చేయకపోతే.. ఆమె గురించి తెలిసిందే కదా.. మామూలుగా ఉండదు మరి.

# షర్ట్ ఓపెన్ చేసిన భామలు



రకుల్ ప్రీత్ తాజాగా వదిలిన ఫోటోలు, నభా నటేష్ లో దుస్తుల్ని ప్రమోట్ చేస్తూ పెట్టిన పోజులు సోషల్ మీడియాని తగలబెట్టేసేలా ఉన్నాయి. ఈ భామల ఫోటోలు నెట్టింట్లో అందరినీ ఆకట్టుకుంటున్నాయి. మామూలుగానే అందాల ప్రదర్శనలో ఈ ఇద్దరు భామలు తమదైన ముద్రను వేస్తుంటారు. ఇద్దరూ వర్కౌట్లతో జిమ్‌లో పెట్టే పోజులు, వదిలే వీడి యోలు ఫ్యాన్స్‌కు కిక్కిచ్చేలానే ఉంటాయి. సోషల్ మీడియాలో సెలెబ్రిటీలు అందులో మరీ ముఖ్యంగా హీరోయిన్లు తమ క్రేజ్‌ను, ఫాలోయింగ్‌ను కాపాడుకునేందుకు రకరకాల దారుల్ని వెతుక్కుంటున్నారు. అందాల ప్రదర్శనతో హీరోయిన్లు చేస్తున్న ఫోటో షూట్లు, వదలుతున్న ఫోటోలు, పెడుతున్న పోజులు ఎలా ఉంటున్నాయో అందరికీ తెలిసిందే. తెరపై కంటే ఇలా సోషల్ మీడియాలోనే ఎక్కువగా అందాలను ప్రదర్శిస్తున్నారు. ఈ అందాల ప్రదర్శనతో అయినా ఆఫర్లు వస్తాయని కొందరు ఆశపడుతుంటారు. ఇక తాజాగా నభా నటేష్, రకుల్ ప్రీత్‌లు వదిలిన ఫోటోలు మంటలు పెడుతున్నాయి.

రకుల్ ప్రీత్ ప్రస్తుతం సౌత్‌ను దాదాపుగా వాష్ అవుట్ అయినట్టే. రకుల్ ప్రీత్‌కు తెలుగులో హిట్టు వచ్చి, పెద్ద సినిమాలో కనిపించి చాలా కాలమే అవుతోంది. ఆమె ఫోకస్ అంతా కూడా బాలీవుడ్ సినిమాల మీదే ఉంటోంది. ఇక్కడ మాత్రం అప్పుడప్పుడు వివాదాలతో వార్తల్లో నిలుస్తుంటుంది. ఆమె పేరుని రాజకీయంగా ముడిపెట్టి వచ్చే రూమర్లు, చేసే ట్రోలింగ్ అందరికీ తెలిసిందే. ఇక సోషల్ మీడియాలో ఈ భామ అప్పుడప్పుడు తన ఫాలోవర్ల మైండ్ బ్లాక్ చేసేలా ఫోటోలను వదులుతుంటుంది. తాజాగా రకుల్ ప్రీత్ వదిలిన ఫోటోలు, అందులో షర్ట్ లేకుండా, అందాలను ప్రదర్శించిన తీరుకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఇక నభా నటేష్ అయితే బాలీవుడ్ భామ దిశా పటానీ బాటలో నడుస్తోన్నట్టు గా ఉంది. ఇంత వరకు కెల్విన్ క్లైన్ అనే లోదుస్తులకు దిశా పటానీ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండేది. తాజాగా నభా నటేష్, రకుల్ ప్రీత్ ఒకే టైపులో ఫోటో షూట్ చేసినట్టుగా కనిపిస్తోంది. ప్రస్తుతం వీరిద్దరి ఫోటోలు నెట్టింట్లో బాగానే ట్రెండ్ అవుతున్నాయి. నభా నటేష్ మళ్లీ బిజీ అవ్వాలని ప్రయత్నిస్తోంది. కానీ ఆమెకు లక్ కలిసి రావడం లేదు. ఇక ఆమె హోప్స్ అన్నీ కూడా నిఖిల్ స్వయంభు చిత్రపైనే ఉన్నాయనిపిస్తోంది.

# సినిమా అంటే కళ కాదు కామర్స్..



టాలీవుడ్, కోలీవుడ్‌లో ఎనో సూపర్ హిట్ సినిమాలను చేసిన హీరో సిద్దార్థ్ ఈమధ్య కాలంలో చేస్తున్న వ్యాఖ్యలు చర్చనీయాంశం అవుతున్నాయి. ఆయన రాజకీయాలను ఉద్దేశించి, సినిమా ఇండస్ట్రీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఆమధ్య వైరల్ అయ్యాయి. తాజాగా సినిమా ఇండస్ట్రీ గురించి, బడ్జెట్, వసూళ్ల గురించి సిద్దార్థ్ చేసిన వ్యాఖ్యలు మరోసారి ఆయన్ను వార్తల్లో నిలిపాయి. ఇండైరెక్ట్‌గా పుష్పతో పాటు ఇతర సినిమా కలెక్షన్లకు సిద్దార్థ కౌంటర్ ఇచ్చారనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇంతకీ ఆయనేమన్నారో చూద్దాం.

ఒకప్పుడు సినిమా హిట్ అంటే.. 100 రోజులు, 150 రోజులు, 200.. 300 అని లెక్కలుండేవి. కానీ ఈ మధ్యకాలంలో ఈ లెక్కలన్నింటినీ చెరిపేశాయి కలెక్షన్లు. ఏ సినిమాకి ఎక్కవ కలెక్షన్లు వస్తే అదే హిట్టూ.. సినిమాలో కంటెంట్ ఉన్న్ లేకపోయినా కలెక్షన్లు వచ్చాయంటే అది హిట్టకిందే లెక్క కడుతుండటంతో ఈ కలెక్షన్ కిటుకులపై కీలక వ్యాఖ్యలు చేశారు హీరో సిద్దార్థ్. సినిమాకు వసూళ్లు బాగా వచ్చినంత మాత్రాన అది మంచి సినిమా అవ్వదని, ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీ కళకు బదులు కామర్స్ ప్రధానంగా మారిందని అన్నారాయన. సినిమా అనేది కేవలం కమర్షియల్ ఎలిమెంట్‌గా మారిందని హీరో సిద్దార్థ్ వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్‌లో జరిగిన సాహితీ ఉత్సవంలో సినిమా – సామాజిక మార్పు అంశంపై చర్చలో సినిమా ఇండస్ట్రీ నుంచి హీరో సిద్దార్థ్ పాల్గొన్నారు. ఆ సమయంలో సిద్దార్థ్ మాట్లాడుతూ సినిమా అనేది పూర్తి స్థాయి కమర్షియల్ ఎలిమెంట్‌గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా బడ్జెట్, వసూళ్ల ప్రమాణంగానే ఇండస్ట్రీ నడుస్తుందని ఇండైరెక్ట్‌గా భారీ బడ్జెట్ సినిమాలపై అసహనం వ్యక్తం చేశారు.

సాహితీ ఉత్సవంలో సిద్దార్థ్ మాట్లాడుతూ.. 'శ్రీశ్రీ గారి రచనలు చదవడంతో పాటు వేటూరి, సిరివెన్నెల గారి వల్ల తెలుగు భాష నేర్చుకున్నాను. మణిరత్నం గారి వద్ద సహాయ దర్శకుడిగా చేస్తున్న సమయంలో వేటూరి గారు పరిచయం అయ్యారు. వేటూరి, సిరివెన్నెల గారిని తెలుగులో ఏ చిన్న విషయం అర్థం కాకున్నా మొహమాటం లేకుండా అడిగేవాడిని. అలా తెలుసుకోవడం వల్లే నాకు తెలుగు భాష వచ్చింది. 7 భాషల్లో సినిమాలు చేసే అవకాశం నాకు దక్కింది. ఇప్పుడు సినిమాల గురించి బడ్జెట్, వసూళ్ల గురించి ఎక్కువ మాట్లాడుతున్నారు. సినిమాను ఒక కామర్స్‌గా మార్చేశారు. బాధ్యతాయుతంగా సినిమాలు చేయడం లేదు.

# వెంకీమామ రికార్డ్



సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఇప్పటికీ దుమ్ములేపుతున్న సంగతి తెలిసిందే. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు వచ్చిన టాక్, కొల్లగొడుతున్న రికార్డుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇక సీనియర్ హీరోల్లో వెంకటేష్ ఇప్పుడు రికార్డుల్ని క్రియేట్ చేశాడు. ఇంత వరకు టాలీవుడ్ సీనియర్ హీరోల్లో ఎవ్వరూ కొట్టని రికార్డుల్ని వెంకీమామ నెలకొల్పాడు. 270 కోట్లకు పైగా గ్రాస్‌ను సాధించిన ఘనత కేవలం వెంకీమామకే దక్కింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా క్రియేట్ చేస్తున్న రికార్డులు చేసిన టాలీవుడ్, ట్రేడ్ సర్కిళ్లు షాక్ అవుతున్నాయి. సంక్రాంతి సీజన్ ముగిసినా కూడా ఇదేం వసూళ్లురా నాయనా అనుకునేలా వస్తున్నాయి. ఇంకా అన్ని చోట్లా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. షోలన్నీ నిండిపోతోన్నాయి. ఫ్యామిలీ ఆడియెన్స్ దెబ్బకు సినిమాకు కాసుల వర్షం కురుస్తోంది. సినిమా టాక్, కలెక్షన్లకు తగ్గట్టుగా టీం ఇంకా ప్రమోషన్స్‌ను చేస్తూనే ఉంది. రీసెంట్‌గా భీమవరంలో సక్సెస్ మీట్‌ను నిర్వహించిన సంగతి తెలిసిందే.

భీమవరం సక్సెస్ మీట్‌లో వెంకీ మామ ఎనర్జీ చూసి అంతా షాక్ అవుతున్నారు. ఈ రేంజ్‌లో సినిమాను ప్రమోట్ చేసుకున్న హీరో ఇంకొకరు లేరని పొగిడేస్తున్నారు. ఓ సినిమా కోసం, ప్రమోషన్స్ ఈ వయసులోనూ ఇంత కష్టపడుతున్నాడు.. అంటూ వెంకీమామను ఆకాశానికి ఎత్తేస్తున్నారు. ఇక వెంకీమామ ఇప్పుడు టాలీవుడ్ సీనియర్ హీరోల్లో టాప్ పొజిషన్‌కు వెళ్లిపోయాడు. ఇన్ని రోజులు అసలు పోటీలోకి కూడా వెంకీమామ ఉండేవాడు కాదు. సీనియర్ హీరోలు అంటే చిరంజీవి, బాలయ్య మధ్యే పోటీ అనేట్టుగా ఉండేది. ఇక నాగార్జున అప్పుడప్పుడు అలా వచ్చి మెరుస్తాడు. కానీ ఎప్పుడూ కూడా పోటీ ఇచ్చే స్థాయిలో కలెక్షన్లను రాబట్టలేదు. ఇక వెంకీ మామ ఎఫ్ 2, ఎఫ్ 3లతో మెప్పించాడు. సైంధవ్ అని గత ఏడాది డిజాస్టర్ హిట్ ఇచ్చాడు. కానీ ఈ సారి మాత్రం ఇండస్ట్రీ అంతా షాక్ అయ్యేలా బ్లాక్ బస్టర్ హిట్‌ను ఇచ్చాడు. కొన్ని చోట్ల అయితే పుష్ప 2, ఆర్ఆర్ఆర్ రికార్డుల్ని కూడా లేపేశాడు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,